TPLE10IB 168
1

విశ్వసాహిత్యమాల : 55

ప్రజల
ప్రజాతంత్ర నియంతృత్వం

మావ్-త్సీ-తుంగ్

అనువాదం :
మహీధర జగన్మోహన్‌రావు

1952, డిశంబరు

విశ్వసాహిత్యమాల, రాజమండ్రి

2

On People's Democratic Dictator-Ship

By: **MAO TSE-TUNG.**

Published by: **FOREIGN LANGUAGES PRESS, PEKING IN 1949.**

అవంతీ ప్రెస్, రాజమండ్రి.

వెల 8 అణాలు

3

పీఠిక

నవచైనా నిర్మాత మావ్-త్సె-తుంగ్ వ్రాసిన యీ వ్యాసం చాల ముఖ్యమైనది. చైనా విప్లవోద్యమ సమస్యలు కొన్ని యిందులో పరామర్శింప బడినాయి. ఇట్టి చర్చ మన కీనాడెంతో అవసరము.

ఇదివరలో మావ్ వ్రాసిన "ఆచరణ" యను వ్యాసము ననువదించి, విశ్వసాహిత్య మాల ప్రచురించింది. త్వరలోనే "వైరుద్ధ్యాలు" లేక "ద్వంద్వాలు" అనే మార్క్సిస్టు తాత్త్విక వ్యాసం ప్రచురించ బోతున్నాము.

కామ్రేడ్ మావ్ రచనలు మరికొన్నిటిని కూడ ప్రచురించుటకై యత్నిస్తున్నాము. ఆంధ్ర పాఠకలోకం సమాదరించుచో మా యత్నాలు ఫలవంతములు కాగలవు. చైనాను గురించీ, ప్రపంచాన్ని కదిల్చివేచిన చైనా విప్లవాన్ని గురించీ, చైనా విప్లవ సారథులైన మావ్ మొదలైన వారి సిద్ధాంతాలను గూర్చీ తెలుగుభాషలో వున్న పుస్తకాలు చాల కొద్దిగా మాత్రమే. చైనా సాహిత్యమును మన తెలుగు భాషలోకి తేవడానికి యథాశక్తి విశ్వసాహిత్యమాల ప్రయత్నించగలదని మనవి చేస్తున్నాము.

తెలుగు భాషను సుసంపన్నంగా చేయడానికై యెంతమంది కృషియైనా అవసరమే. దీనిలో పోటీ యనే భావని కెడము లేనేలేదు. ఐననూ యిందుకు దక్షులగువారు పూనుకొంటేనే సత్ఫలితాల నీయగలదు. లేనిచో యేవేవో పుస్తకాలు తయారవుతాయే గాని వాటివల్ల ఫలితం వుండజాలదు. మార్క్సు, ఏంజిల్సు, లెనిన్, స్టాలిన్, మావ్ మొదలైన వారి గ్రంథాల్ని అనువదించుటకు యెంతో దక్షత గావాలి. ఇటీవల లెనిన్, మావ్‌ల పుస్తకాలు కొన్ని తెలుగులో వెలువడినవాటిని చూస్తే మా యీ సూచన యెంత అవసరమో తెలుస్తుంది. మూలవిషయం యొక్క సమగ్రజ్ఞానం గాని, అర్థప్రకటన గావించగల భాషాజ్ఞానం గాని లేకుండా యిట్టి భౌతిక తత్త్వవేత్తల గ్రంథాలు అనువదించడం, ప్రచురించడం కూడ యెంతో

హానికరములు. పోనీయంటే గ్రంథవిమర్శనా సాంప్రదాయాలుకూడ మనలో యేర్పడలేదు. అప్రస్తుత ప్రశంస, వ్యక్తి పొగడ్త,—యివి మాత్రమే అనేక సందర్భాల్లో 'గ్రంథవిమర్శ' క్రింద చెలామణీ యవుతున్నాయి. ఆయా విషయాలపై కృషి గావించినవారిచే గ్రంథవిమర్శలు వ్రాయించి ప్రచురించు సత్సాంప్రదాయాన్ని మన పత్రిక లనుసరించు టెంతో అవసరము. ఇప్పుడిప్పుడే కొన్ని పత్రికలిందుకై యత్నిస్తూండడం ముదావహము. పాఠకులు తాము చదువదగిన పుస్తకాల నెంచుకొనుటలో పత్రికలలోని గ్రంథవిమర్శలు తోడ్పడాలి. అప్పుడే మంచి మంచి పుస్తకాలకు ప్రోత్సాహము, చెడు పుస్తకాలకు నిరోధము కలిగి, మేలొనగూరగలదు.

రాబోవు మాగ్రంథము 'మానవులు - మహీధరములు'. ఇదొక చక్కని శాస్త్రీయ గ్రంథము. పిల్లలకుకూడ సుబోధకంగా వుండునట్లుగా 'ఇలిన్' అను వైజ్ఞానిక రచయిత దీనిని వ్రాసేడు. ప్రతి ఒక్కరూ దీనిని తమయింట వుంచవలసిన గ్రంథమిది. ఆంధ్రమహాజనులు మాకు తగు ప్రోత్సాహమిచ్చుచో యితోధికంగా భాషాసేవ చేయగలమని మనవి చేస్తూ సెలవు తీసుకుంటాము.

రాజమండ్రి.
30-10-1952.

మహీధర జగన్మోహనరావు,
సంపాదకుడు.

3/07 5

వేమన పంచాయతీ
తేల (సంఘ) గ్రంథాలయం,
కృష్ణా జిల్లా,

ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వం

[1949 జూలై ఒకటో తేదీని చైనా కమ్యూనిస్టు పార్టీ యిరవై యెనిమిదో సాంవత్సరికోత్సవ సందర్భంలో వ్రాసినది.]

చైనా కమ్యూనిస్టు పార్టీ యిరవై యెనిమి దేళ్ళుగా వుంటూవుందనే యదార్థాన్ని యీ దినం, జూలై ఒకటో తేదీ, మనందరకూ జ్ఞాపకం చేస్తూంది. ఒక వ్యక్తి కెట్లో అట్లే ఒక రాజకీయ పార్టీకి కూడా బాల్య, యౌవన, కౌమార, వార్ధక్యాది అవస్థలన్నీ వుంటాయి. చైనా కమ్యూనిస్టు పార్టీ యిప్పుడింక చిఱుత వయసుదీ గాదు; కౌమారావస్థలో నున్నదీ గాదు; దానికిప్పుడు యౌవనం, ప్రాజ్ఞత వచ్చింది. ఒక వ్యక్తి వృద్ధుడై నప్పుడు అతనికి చావు దగ్గరికి వస్తుంది; అల్లాగే రాజకీయ పార్టీల విషయంలో కూడా మరణం తప్పదు. ఇది సాధారణ సత్యం. వర్గ భేదాలు తొలగించ బడినప్పుడు వర్గకలహ సాధనాలైన రాజకీయ పార్టీలూ, రాజ్యాంగ సాధనాలూ ప్రయోజన రహితము లవుతాయి. అందుచేత నవి క్రమంగా అనవసరమైనవై, శుష్కించి పోతాయి. తమ చారిత్రక పాత్రను నిర్వహించినవై యీ పార్టీలూ, రాజ్యాంగ సాధనాలూ క్రమంగా శుష్కించి, శిథిలమై పోవడంతో మానవ సమాజం యింకో వున్నత దశకు పురోగ మిస్తుంది.

కమ్యూనిస్టు పార్టీ బూర్జువా పార్టీ లన్నిటి కంటె విభిన్నమైనది, విలక్షణ మైనది. వర్గ భేదాలను రద్దు గావించా లనడా

నికీ, రాజ్యాంగాధికారాన్ని, రాజకీయ పార్టీలనూ రద్దుగావిం చాలనడానికీ బూర్జువా పార్టీల వారందరూ భయపడతారు. కాని మనమో? కేవలం వర్గ భేదాల్నీ, రాజ్యాంగాధికారాన్నీ, పార్టీ లనూ తొలగించేందు కనువైన పరిస్థితుల్ని సృష్టించే టం దుకే యావచ్ఛక్తినీ వుపయోగించి కృషి గావిస్తూన్నామని మనం బాహాటంగా ప్రకటిస్తాము. అట్టి పరిస్థితుల్ని సృష్టించే టందుకే కమ్యూనిస్టు పార్టీ, ప్రజా నియంతృత్వ రాజ్యాంగాధి కారమూ వున్నాయి.

ఈ సత్యాన్ని గుర్తించని వాడు కమ్యూనిస్టు గాజాలడు. పిన్న వయస్కులైన కామ్రేడ్స్, పార్టీలో నూతనంగా చేరిన వారూ, మార్క్సిజం – లెనినిజంను బాగుగా అధ్యయనం చేయనివారూ బహుశః యీ యదార్థాన్ని గ్రహించకపోవచ్చు. వారు యీ యదార్థాన్ని గ్రహించినప్పుడే వారికి ప్రపంచాన్ని గూర్చి సరైన దృక్పథం యేర్పడుతుంది. వర్గాలు, పార్టీలు, రాజ్యాంగాధికారం,– వీటన్నిటినీ తొలగించు కొనే క్రమ పంథా లోనే యీ మానవ జాతియంతా కూడ పయనించి తీరాలని వాళ్లు గ్రహించాలి. ఎటొచ్చీ యెప్పుడు, యెల్లాగ మొదలైన వివరాలు మాత్రమే చర్చనీయాంశాలుగా వుంటాయి.

ప్రపంచ మంతటా కమ్యూనిస్టులు బూర్జువా వర్గీయులకంటె అధిక ప్రజ్ఞావంతులుగా వుంటారు. వస్తువుల వునికినీ, పరిణా మాన్ని శాసించే ప్రధాన సూత్రాల్ని గూర్చిన శాస్త్రీయ పరి జ్ఞానం కలిగియుండడమే దీనికి కారణం. కమ్యూనిస్టులు గతిత

ర్యాన్ని బాగా అవగాహన చేసుకుని, యెంతో నిశితమైన, శాస్త్రీయమైన దృష్టితో ముందుకు చూడ గలుగుతారు.

కాని, బూర్జువావర్గం యీ సత్యాన్ని అంగీకరించ నిరాకరిస్తుంది. ఎందుచేత? ప్రజలముందు తమ పరాజయాన్ని అంగీకరించనొల్లరు, వారు. మనం, అనేక యితర దేశ ప్రజలతో కలిసి జపాను సామ్రాజ్యవాదాన్ని ఓడించేము,- ఆ రీతిగానేయిప్పుడు కుమింటాంగ్‌నుకూడా ఓడిస్తూన్నాము. కాని, ఓటమిచెందుతూన్నవాళ్లకిమాత్రం యీస్థితి యెంతో అసంబద్ధమైనదిగానూ, బాధాకరమైనదిగానూ కనబడుతుంది.

ఐతే, శ్రామికవర్గానికి, కష్టజీవులకు, కమ్యూనిస్టులకు ఓడించబడడమనే యీ సమస్య అసలు లేనేలేదు. వాళ్ళ ముందున్న కర్తవ్యమొక్కటే. వర్గభేదం, రాజ్యాంగయంత్రం, రాజకీయ పార్టీలూ సహజంగానే నమసిపోయే పరిస్థితుల్ని సృష్టించేటందుకు గట్టిగా కృషిగావించడమే వాళ్ళ కర్తవ్యం. మానవజాతి అంతా, సార్వత్రికంగా, సామరస్యభావంతో పురోగమించగల పరిస్థితుల్ని సృష్టించేందుకు సర్వాత్మనా కృషిగావించడమే కమ్యూనిష్టుల లక్ష్యమని స్పష్టము.

మానవాభ్యుదయ మార్గంలోని సుదూరదృశ్యాల్నిమాత్రమే మనమిచ్చట అతిక్లుప్తంగా పరామర్శించి యున్నాము. ఇందువల్ల తరువాత మనల నెదుర్కొనే సమస్యల్ని విడగొట్టేటందుకు యెంతో సౌలభ్యం యేర్పడుతుంది.

మన పార్టీ యిరవై యెనిమిదేళ్లుగా వుంటూంది. ఈ యిరవై యెనిమిదేండ్లూ మనం ప్రశాంతంగా గడిపియుండలేదు. యెన్నో కష్టపరంపరల నెదుర్కొంటూ, కష్టాలమధ్యనే మన మీ కాల మంతనూ గడపియున్నామని అందరూ యెరింగినదే! మన మీ కాలంలో యెందరో విదేశీయశత్రువుల్నీ, దేశీయశత్రు వుల్నీ యెదిరించి పోరాడాల్సి వచ్చింది. అంతేగాక పార్టీకి లోపలనూ, వెలుపలనూ వున్న శత్రువుల్నికూడా మనం యెది రించాల్సి వచ్చింది. ఈ పోరాటానికై మహాశక్తివంతమైన ఆయుధాన్ని మనకొసంగిన మహనీయులు మార్క్సు, ఏంజిల్సు, లెనిన్, స్టాలిన్‌లకు మనమెంతో ఋణపడియున్నాము. వారొసం గిన ఆయుధం పేరే 'మార్క్సిజం - లెనినిజం'.

లెనిన్ 'వామపక్ష కమ్యూనిజం - బాల్యారిష్టం' * అనే గ్రంథం 1920లో వ్రాస్తూ, రష్యన్ బోల్షివిక్కులు విప్లవ సిద్ధాంతం కోసం గావించిన నిరంతర అన్వేషణను వర్ణించి యున్నాడు. అనేక దశాబ్దాలపాటు యెన్నో అవస్థలూ, కష్టాలు పడిపడి, యెట్టకేలకు రష్యనులు మార్క్సిజాన్ని కనుగొన్నారు. అక్టోబరు విప్లవాత్పూర్వం రష్యాలో వుండిన పరిస్థితులకీ, చైనా పరిస్థితులకీ అనేక విషయాల్లో పోలికలూ, సామ్యం వున్నాయి. చీనా - రష్యాలు రెంటిలోనూ భూస్వామ్యపీడనా విధానం వుంది. ఆర్థికంగానూ, సాంస్కృతికంగానూ యీ రెండు దేశాలూ

* లెనిన్ మహాశయుని ప్రధాన సిద్ధాంతగ్రంథం "వామపక్ష కమ్యూనిజం-బాల్యారిష్టం" అనుదాన్ని 1952 జూన్‌లో విశ్వసాహిత్యమాల ప్రచురించింది.

కూడ యెంతో వెనకబడివున్నవే; కానైతే యీ విషయంలో చీనా మరింతగా వెనకబడియున్నదని చెప్పాలనుకోండి. ఈ రెండు దేశాల్లోనూ కూడా అభివృద్ధికాముకులు యెన్నోకష్టాల్ని సరకు గొనకుండా, జాతీయాభివృద్ధిని సాధించడానికై కావలసిన విప్లవ సత్యాన్ని అన్వేషించేరు.

1840 లో జరిగిన 'నల్లమందు యుద్ధం' లో చీనా ఓడిపోయినప్పటినుంచీ అభ్యుదయకాములైన చైనీయులు పాశ్చాత్య దేశాలనుంచి యీ సత్యాన్ని తెలుసుకోవాలని యత్నించుతూ వచ్చేరు. ఆ అన్వేషణలో వా రెన్నెన్నో యిడుములను పడ్డారు. హుంగ్ హ్సియూ చు-ఆన్, కాంగ్ యూ వీ, యెన్ ఫూ, సన్ యత్ సేన్లు, కమ్యూనిస్టుపార్టీ పుట్టకపూర్వం యీ సత్యాన్వేషణంలో పాశ్చాత్యదేశాలవైపు దృష్టి సారించినవారిలో ముఖ్యులు. ఆ కాలంలో అభ్యుదయ కాంక్షులైన చైనీయులంతా కూడా పాశ్చాత్యుల నూతనబోధనలున్న యే గ్రంథాన్నైనాసరే నూరి త్రాగేసేవాళ్ళు. జపాను, బ్రిటను, ఫ్రాన్సు, జర్మనీ, యునైటెడ్ స్టేట్సులకు చీనా విద్యార్థు లసంఖ్యాకంగా పంపబడ్డారు. పాశ్చాత్యులనుంచి నేర్చుకోడానికి శక్తివంచన లేకండా కృషి గావించబడింది. సాంప్రదాయకమైన సనాతన పరీక్షా పద్ధతికి స్వస్తిచెప్పి, కొత్తరకం పాఠశాలలు స్థాపించేరు. తొలకరి చినుకులకు బైలుదేరు వెదురుమొలకలకువలె యెక్కడ చూచినా యీ క్రొత్త పాఠశాలలే. అటువంటి పాఠశాలల్లోనే నేను చిన్నతనంలో యీ సంగతులన్నీ నేర్చుకున్నాను.

ఈ నూతన బోధనలు తెలిపేదేమిటి? పాశ్చాత్య బూర్జువా ప్రజాతంత్రంయొక్క నూతన సంస్కారాన్నివి తెలుపుతాయి. అనగా ఆ నాటి సాంఘిక సిద్ధాంతాలు, ప్రకృతిశాస్త్రవిజ్ఞానము యిందులోని విషయాలుగా వుంటాయి. ఈ నూతన విజ్ఞాన బోధనలు మన పురాతన జమీందారీ సంస్కృతికీ, మన పురాతన జ్ఞానబోధనలకూ విరుద్ధంగా వుండేవి.

ఈ నూతన బోధనల నందుకొనేవాళ్లు చాలకాలంవరకూ కూడ యిది చైనా నుద్ధరించగలదని విశ్వసించేవాళ్ళు. పురాతన సంస్కారానుయాయులుగాక మరెవరూ యీ నూతన బోధనలనుగూర్చి యెల్లాంటి సందేహాన్నీ వెలిబుచ్చేవారుగారు. మన దేశాన్ని వుద్ధరించుకోడాని కేకైకమార్గం యీ బోధనల ద్వారా లభిస్తుందనీ, మన దేశాన్ని ఆధునికం గావించుకోడానికి యివి దారి చూపుతాయనీ, అందులకై విదేశాలలో చదువుకోడమే యేకైక మార్గమనీ వారు విశ్వసించేవారు.

ఆ నాడు విదేశాల్లోకల్లా అభ్యుదయకరమైనవి పాశ్చాత్య పెట్టుబడిదారీదేశాలు మాత్రమే. ఆధునిక బూర్జువారాజ్యాల్ని నిర్మించుకోడంలో ఆ దేశాలు సఫలమైనాయి. జపానీయులు, పాశ్చాత్యులనుంచి నేర్చుకొన్నవాటిని ఆచరణలో బెట్టి సఫలులైనారు. అట్లే చైనీయులుకూడ సద్యః జపానీయుల నుంచి నేర్చుకోవాలనుకున్నారు. ఆ రోజుల్లో రష్యాను వెనుకబడి యున్న దేశంగా భావించడంవల్ల దానినుంచి మనవాళ్ళేమీ నేర్చుకో బ్రయత్నించ లేదు.

చైనీయులం విదేశీయులనుంచి నేర్చుకొన్నప్పటి పరిస్థితు లిట్టివి. ఈ కాలం 1840 నుంచి 1900 వరకూ నని చెప్పవచ్చు.

కాని, సామ్రాజ్యవాదుల దురాక్రమణలు చైనీయుల భ్రమల్ని తొలగించినాయి. పాశ్చాత్యులనుంచి నేర్చుకోడం విషయమై మనవారిలో వుండిన భ్రమల్ని సామ్రాజ్యవాదులే పారద్రోలేరు. ఎల్లప్పుడూ కూడ శిష్యులపై గురువులే అత్యాచారం గావించడం ఆశ్చర్యంగాదూ?

పాశ్చాత్యులనుంచి చైనీయులు నేర్చుకొన్న విషయాలు కూడ యెన్నోవున్నాయి. కాని ఆ నేర్చుకొన్నదానిని వారు ఆచరణలో పెట్టజాలకపోయేరు. చైనీయుల ఆశయాలు విఫలమైపోతూ వచ్చేయి. వాళ్ళ పోరాటాలన్నీ, వుదాహరణకు దేశవిస్తృతోద్యమమైన 1911 విప్లవం కూడా అపజయంతో అంతమైంది. రోజు రోజుకీ దేశపరిస్థితులు దిగనారిపోతూ, చివరికి జీవితమే దుర్భరమయే స్థితి వచ్చింది. అనుమానాలు పుట్టినాయి, పెరిగినాయి, అభివృద్ధి జెందినాయి. మొదటి ప్రపంచ యుద్ధం యావత్ప్రపంచాన్నీ కదిపేసింది. రష్యనులు అక్టోబరు విప్లవాన్ని జయప్రదం గావించి, ప్రపంచంలోని ప్రప్రథమ సోషలిస్టు రాజ్యాన్ని నిర్మించేరు. రష్యన్ శ్రామికవర్గం యొక్క, కష్టజీవులయొక్క అంతర్గర్భితమైన విప్లవశక్తి, అంతవరకూ నివురుగప్పిన నిప్పులా బైటికి కనబడకుండా వున్నట్టిది,– లెనిన్, స్టాలిన్ల నాయకత్వంక్రింద హఠాత్తుగా అగ్నిపర్వతంలా బ్రద్ద

మైంది. అప్పటినుంచీ చైనీయులూ, యావత్ మానవజాతీ కూడా రష్యనులను నూతన దృష్టితో చూడసాగేరు.

అప్పుడే, కేవలం అప్పుడే చైనీయులు నూతనశకం ప్రారంభించేరు. ఆలోచనల్లోనూ, ఆచరణలోనూ, జీవితంలోనూ చైనాప్రజ నూతనశకంలో అడుగు బెట్టింది. వాళ్లు మార్క్సిజం-లెనినిజం లో నొక సార్వత్రిక సత్యాన్ని, సర్వేసర్వత్రా అనువర్తింపజేయదగిన సత్యాన్ని కనుగొన్నారు. దానితో చైనాలో బ్రహ్మాండమైన మార్పులు కలుగ నారంభించేయి.

చైనీయులకు మార్క్సిజాన్ని మొదట నేర్పినవాళ్లు రష్యనులు. అక్టోబరు 1917 విప్లవానికి పూర్వం చైనీయులకు లెనిన్, స్టాలిన్‌ల పేర్లు కూడా తెలియవు. అంతేగాదు. మార్క్స్, ఏంజెల్సుల పేర్లు కూడ వారికి అపరిచితమైనవే. మన దేశానికి మార్క్సిజం-లెనినిజంయొక్క సందేశాన్ని వినిపించినది, అక్టోబరు విప్లవఘోషయే. చైనాయొక్క, యావత్ప్రపంచంయొక్కా ప్రజానీకాల్లోని పురోగాములు శ్రామిక దృక్పథాన్ని రూపొందించుకొనేలా ప్రోద్బలం గావించిందికూడ అక్టోబరు విప్లవమే నని చెప్పాలి. దేశ భవిష్యత్తులోనికి చూచేందుకు సాధనంగానూ, తమ సమస్యలను పునఃపరిశీలన గావించుకొనేటందుకు మార్క్సిజాన్నొక సాధనంగా గైకొనేందుకు యావత్ప్రపంచాన్నీ ప్రోత్సహించింది కూడా అక్టోబరు విప్లవమే. 'రష్యనులనుసరించిన మార్గాన్నే అనుసరించండి!' అనేదే దాని పర్యవసానంగా పరిణమించింది.

1919 లో చైనాదేశం "మే 4" వుద్యమానికి రంగభూమి అయింది. 1921 లో చైనా కమ్యూనిస్టుపార్టీ ఏర్పడింది. నిరాశాహతుడైన సన్ యత్ సేన్ అక్టోబరు విప్లవాన్ని, చైనా కమ్యూనిస్టుపార్టీనీ యెట్టయెదుట చూచేడు. ఆయన అక్టోబరు విప్లవానికి స్వాగత మిచ్చేడు; రష్యా సహకారానికి ఒడి పట్టేడు: చైనా కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటును వాంఛించేడు.

తర్వాత సన్ యత్ సేన్ మరణించేడు. చియాంగ్ కై షెక్ అధికారానికి వచ్చేడు. యిరవై రెండేళ్ల సుదీర్ఘ కాలంలో చియాంగ్ చైనాను అతి నికృష్ట పరిస్థితుల్లోని కీడ్చేడు.

ఈ పరిస్థితుల్లోనే ఫాసిస్టు వ్యతిరేకమైన రెండో ప్రపంచ యుద్ధం వచ్చింది. యిందులో సోవియటు యూనియనే ప్రధాన శక్తిగా నిలబడింది. ఈ యుద్ధ ఫలితంగా ప్రపంచంలోకల్లా అత్యంత బలోపేతములైన మూడు సామ్రాజ్యశక్తులు కూలిపోయి నాశనంగావడం, మరిరెండు సామ్రాజ్యశక్తులు బలహీనంగావడం జరిగింది ప్రపంచంలో యిక నొక్కటే సామ్రాజ్యవాద శక్తి మిగిలింది. అదే అమెరికా సంయుక్త రాష్ట్రాలు. దీనికిమాత్రం యీ యుద్ధంలో నష్టాలు కలుగలేదు. ఐనను అమెరికాలోకూడా ఆంతరంగిక పరిస్థితులు గందరగోళంలో పడ్డాయి. అమెరికా ప్రభుత్వం ప్రపంచాన్నంతనూ తన గుప్పిట్లో పెట్టుకోదలచింది. చియాంగుకు ఆయుధాలు సప్లైచేసి, చైనా ప్రజల్ని కోట్లాదిగా హత్యగావింపజేసింది. కాని, చైనా ప్రజలు, కమ్యూనిస్టుపార్టీ ఆధిపత్యాన జపాను సామ్రాజ్యవాదుల్ని

తరిమివైచుటేగాక మూడేండ్లపాటు జాతీయవిముక్తి పోరాటాన్ని కొనసాగించి, చియాంగుపై ప్రధాన విజయాలను సాధించేరు.

పాశ్చాత్య బూర్జువా నాగరికత, బూర్జువా ప్రజాతంత్రం, బూర్జువా ప్రజాస్వామిక విధానాలు.- యివన్నీ చైనా ప్రజల దృష్టిలో పతనాన్ని చెందిన దీకారణాలవల్లనే. బూర్జువా ప్రజాతంత్రం వైదొలగి, దానిస్థానే ప్రజల ప్రజాతంత్రం స్థాపించబడింది. యిదంతా కార్మికవర్గనాయకత్వం క్రిందనే జరిగింది. బూర్జువా రిపబ్లిక్ తొలగిపోయి, ప్రజల ప్రజాస్వామికం నిలుపబడింది. తర్వాత యిదే సోషలిజానికీ, కమ్యూనిజంకూ, వర్గభేదాలు తొలగించబడేటందుకూ, విశ్వజనీన సామరస్య సౌమనస్య భావాలకూ అవకాశాన్ని కల్పించింది.

కాంగ్ యూవీ 'విశ్వజనీన సామరస్యం' అనే గ్రంథాన్ని వ్రాసేడేగాని, అందుకు మార్గాన్ని కనుగొనజాలక పోయేరు. బూర్జువా రిపబ్లిక్ అనేది పాశ్చాత్య దేశాల్లో మాత్రమే వున్న విధానం; చైనాలో అది సాధ్యంగా లేదు. ఎందుచేతననిన సామ్రాజ్యవాదంచేత పీడించబడుతూన్న దేశమగుటవల్ల. విశ్వజనీన సామరస్యభావం చైనా ప్రజల్లో కలిగించేందుకు మార్గం ఒకటే వుంది. కార్మికవర్గ నాయకత్వంక్రింద ప్రజలు ప్రజాస్వామికం స్థాపించడ మొక్కటే ఆ మార్గము.

విశ్వజనీనతకై అన్ని యితరమార్గాలూ చేపట్టి, యత్నించి, విఫలురైనారు చైనీయులు. మార్గాంతరాన్వేషణలలో, తత్సాధ

కులలో కొందరు మార్గమధ్యంలోనే శ్రాంతులై కూలిపోయేరు. మరికొందరు తమ పంథాలోని తప్పును కనుగొన్నారు. మరి కొంతమంది తమ అభిప్రాయాల్ని మార్చుకొనే యత్నంలో వున్నారు. సంఘటనలత్యంత దురితగతిలో జరుగ నారంభించేయి. దానితో చాలమంది, మార్పు హఠాత్తుగా వచ్చేసిందనీ, తాము ప్రతిదాన్ని పునరాలోచించుకోవాలనీ, మళ్ళీ అక్షరాభ్యాసం ప్రారంభించాలనీ అనుకో నారంభించేరు. ఈ రకమైన మనస్తత్వంలో అర్థంవుంది. దానికి మనం స్వాగతమిస్తాం. ఎవరైనా తిరిగి నేర్చుకోవాలనుకుంటే అట్టి సద్భావాన్ని మనం మెచ్చుకుంటాం.

అక్టోబరు విప్లవం తరువాత మార్క్సిజం-లెనినిజం పఠించిన చైనా శ్రామికవర్గ పురోగాములు చైనా కమ్యూనిస్టు పార్టీని నిర్మించేరు. అప్పటినుంచీ అది రాజకీయ పోరాటంలోనికి ప్రవేశించి, అనేక చుట్టు దారులగుండా యిరవైయెనిమిదేండ్లు ప్రయాణించి, కట్టకడపటికి ప్రధానమైన విజయాల్ని సాధించింది.

సన్ యత్ సేన్ 'నలభైయేండ్ల అనుభవం' వల్ల సంపాదించిన అనుభవాలను తన వీలునామాలో పొందు పరచేరు. గత యిరవై యెనిమిదేండ్ల అనుభవంలోనూ చైనా కమ్యూనిస్టులు వచ్చిన నిర్ణయాలు కూడా యిటువంటివే 'మనం ప్రజా సామాన్యాన్ని మేల్కొలిపి, మనలను తమతో సమానులుగా పరిగణిస్తూండే వివిధదేశ ప్రజానీకం గావించే' పోరాటాలలో చేయీ చేయీ కలిపి పోరాడాలి.' అనునవే ఆ నిర్ణయాలు. కాని,

సన్ యత్ సేన్ ప్రపంచ దృక్పథానికీ, మనదృక్పథానికీ యెంతో భేదంవుంది. సమస్యల్ని పరిశీలించడంలోనూ, వాటిని యెదు ర్కోడంలోనూ కూడా సన్ యత్ సేన్ మనకు విభిన్నమైన వర్గ దృక్పథంతోనే, వైఖరితోనే బైలుదేరతాడు. ఐనప్పటికీ 1920 తర్వాత, సామ్రాజ్య వాదులతో పోరాడడమెట్లు? అనే సమస్యపై, ప్రధాన నిర్ణయాలపై ఉభయులమూ ఒకేరకమైన నిశ్చయానికి వచ్చేము.

డాక్టర్ సన్ కీర్తిశేషుడై యిరవైనాలుగేళ్లు గడిచింది. చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన యీ కాలంలో చైనా విప్లవ సిద్ధాంతాచరణలు యెంతో పురోగమించినాయి. ఇవిచైనా స్వరూపాన్నే మూలమట్టంగా మార్చేసినాయి. చైనా ప్రజలు సమకూర్చుకున్న నవీనానుభవాలు ప్రధానంగా యీ క్రిందివని చెప్ప వచ్చును.

1. దేశంలోని ప్రజానీకం మేల్కొల్పబడాలి. అంటే కార్మి కవర్గం, రైతాంగం, మధ్యతరగతులు, జాతీయబూర్జువా; వీరం తాకలిసిన ఐక్య సంఘటన నేర్పరచి, కార్మికవర్గ నాయకత్వాన పని చేయించాలి. తన్మూలంగా పురోగమించి, ప్రజల ప్రజా తంత్ర నియంతృత్వ ప్రభుత్వాన్ని నిర్మించాలి. ఇట్టి ప్రభుత్వం కార్మికవర్గ నాయకత్వం క్రిందనడుస్తూ, కార్మిక కర్షకుల ఐక్యత మీద ఆధారపడి వుంటుంది.

2. విదేశాల్లో ప్రజలుగావించే పోరాటాలన్నిటితోను మనం ఐకమత్యం గలిగివుండాలి. మనలను సమానులుగా పరిగణించే

అన్ని జాతులతోను, వారి విముక్తిపోరాటాలతోను మనంసాను భూతి గలిగివుండాలి. అనగా, సోవియటుయూనియన్ తోను, ప్రతినూతన ప్రజాతంత్ర దేశంతోను, అన్నిదేశాల కార్మికవర్గం, కష్టజీవులైన ప్రజాసామాన్యంతోను మనం కలవాలి. దీనికర్థం అంతర్జాతీయ ఐక్యసంఘటన నేర్పాటు చేసుకోవాలని.

'మీరొకపక్షాన్ని వహిస్తున్నారు!' అనవచ్చు నెవ్వరైనా. అది నిజమే. సన్ యత్ సేన్ నలభైయేళ్ల అనుభవం, చైనా కమ్యూనిస్టుపార్టీ యిరవైయెనిమిదేళ్ల అనుభవం కూడా మనకీ విషయాన్నే బోధిస్తున్నాయి. మనం విజయం సంపాదించా లంటే, దాన్ని స్థిరపచుకో వాలంటే మనం ఒకవైపు మొగ్గితీర వలసిందే. ఈ అనుభవాలరీత్యా చైనా ప్రజలు అటుసామ్రాజ్య వాదంవైపో, యిటు సోషలిజంవైపో మొగ్గితీరాలని తేలుతూంది. ఈ సూత్రానికి మినహాయింపులు లేనేలేవు. గోడమీది పిల్లివలె వుండడం అసంభవం. ఇక మూడోమార్గం అనేదెక్కడా లేనే లేదు. మనం, సామ్రాజ్య వాదులవైపు మొగ్గుదల చూపించే చియాంగు ప్రతీఘాతుక ముఠాను యెదిరిస్తాం. అంతేగాకుండా మూడోమార్గంవుందనే భ్రమల్ని కూడా ప్రతిఘటిస్తాం. చైనా లోనేగాక ప్రపంచమంతటా, యెల్లాటి మినహాయింపులూ లేక ప్రతిఒకరూ అటు సామ్రాజ్యవాదులవైపో, యిటు సోషలిజం వైపో మొగ్గుతారు. తాటస్థ్యం అనేది కేవలం బూటకపు ముసుగు మాత్రమే. మరో మార్గం- మూడోదారి యెక్కడా వుండనే వుండదు.

'మీ మాటలు రెచ్చగొట్టేవిగావున్నాయి!' ఔను. విదేశీయ, దేశీయ ప్రతీఘాతుకులతో మాట్లాడేటప్పుడు, అంటే సామ్రాజ్యవాదులూ, వారిపెంపుడు కుక్కలతో వ్యవహరించేటపుడు మాధోరణి రెచ్చగొట్టేదిగా కనిపించుతుందేమో గాని ప్రజలతోనూ, యితరులతోనూ మాట్లాడే టప్పుడుగాదు. ప్రతీఘాతుకులతో మాట్లాడేటప్పుడు రెచ్చగొట్టడం, సానునయంగా మాట్లాడడం అనే సమస్య లేనేలేదు. ఎదిరివాళ్లు రెచ్చగొట్టేలా మాట్లాడేరా? సానునయముగా మాట్లాడేరా? అను విచక్షణ ప్రతీఘాతుకుల ముందు నిష్ప్రయోజనము. ప్రతీఘాతుకులు-విప్లవకారులు అనే విచక్షణను సరిగా చేయడంవల్లనే ప్రతీఘాతుకుల కుట్రలనూ, కూటనీతులనూ బహిరంగపరచడం, విప్లవకారుల దృష్టినీ, భద్రతనూ, జాగృతినీ కేంద్రీకరించడం జరుగుతుంది. ఇందుమూలంగా శత్రువుల పలుకుబడిని సన్నగిలజేసి, మన నైతికశక్తిని పెంపొందింప చేసుకో గలుగుతాము. కేవలం యీ మార్గాలద్వారానే ప్రతీఘాతుకులు వేరుపరచబడి, జయించబడి, తొలగించబడతారు.

క్రూరమృగము ముందు యెవరూ భీరుత్వాన్ని యేమాత్రమూ ప్రదర్శింపకూడదు. వూ సుంగ్ * నుంచి, చింగ్-యాంగ్ పర్వతసానువులపై రిక్తహస్తుడై భయంకర వ్యాఘ్రాన్ని సంహ

---

* వూ సుంగ్ అనునాతడొక చైనా నవలలోని ప్రసిద్ధ కథా నాయకుడు. ఆతడు నిరాయుధుడై, వట్టిచేతులతో పెద్దపులిని సంహరించినట్లు కథ. ఈ పురాతన చీనా నవల యింగ్లీషులో 'వాటర్ మార్జిన్' 'మానవులంతా సోదరులే' అనే పేర్లతో ప్రచురించ బడింది.

రించిన వూ-సాంగ్ నుంచి పాఠాలు నేర్చుకోవాలి. వూ-సాంగ్‌కు సంబంధించినంతవరకు చింగ్-యాంగ్ పర్వతవ్యాఘ్రం, తాను రెచ్చగొట్టబడినా, లేకున్నా, అతనిని భక్షించే తీరుతుంది. అతడనుసరించ దగినవి రెండే మార్గాలున్నాయి. పులిని చంపడమో, లేదా దానికి యెరగావడమో; మూడో దారి లేనే లేదు,

'మనం ఖచ్చితంగా వ్యవహరించ దలిచేం!' ఈ మాట అక్షరాలా యదార్థం. వ్యవహారంలో మనంతప్పకుండా ఖచ్చితంగానే వుండాలి. మనం కేవలం ప్రతీఘాతులనే యెదిరిస్తాం. మనలను వ్యతిరేకించే ప్రతీఘాతుకులనే యెదిరిస్తాముగాని యింకెవరి జోలికీ యెంతమాత్రమూ పోనేపోము.

మనం విదేశాలతో వర్తక వ్యాపారాదులు చేసుకోకండా, దౌత్య సంబంధాలేర్పాటు చేసుకోకండా ఆటంకాలు కల్పిస్తున్నది ఖచ్చితంగా చియాంగు, అతని బంట్లు ముఠా మాత్రమేనని ప్రజలందరూ తెలుసుకోవాలి. ఈ చియాంగు ముఠాయే సామ్రాజ్య వాదుల చేతి కీలుబొమ్మలు. దేశంలోపలి, వెలుపలి విప్లవ శక్తులన్నిటినీ ఐక్యపరచి, దేశంలోపలి, వెలుపలి ప్రతీఘాతుకులందర్నీ ఓడించినపుడే మనం మన కర్తవ్యాన్ని సక్రమంగా నెరవేర్చ గలము. కేవలం అప్పుడే సమానత్వ ప్రాతిపదికమీద, పరస్పరలాభానికై, పరస్పర ప్రాదేశిక హక్కుల్ని గౌరవించుకుంటూ, మనం అన్ని యితర దేశాలతోనూ దౌత్య సంబంధా లేర్పరచుకోవడం సాధ్యమవుతుంది.

'అంతర్జాతీయ సహకారం పొందకనే మనం విజయాన్ని సంపాదించవచ్చు!' అని మీరననవచ్చును. కాని, యిది పొరబాటు. సామ్రాజ్యవాదం అధికారంలోనున్న యీ శకంలో అచ్చమైన ప్రజావిప్లవం యే దేశంలోనైనా జయం పొందాలంటే అంతర్జాతీయ విప్లవశక్తులనుంచి వివిధములైన సహాయాల్ని పొందకండా తనంతటనే జయించడం అసంభవం. అథవా ఒకవేళ విజయం పొందినా అంతర్జాతీయంగా సహకారం లభించనిదే ఆ విజయాన్ని స్థిరపరచుకోవడమూ అసంభవమే. ఈ విషయమే అక్టోబరు విప్లవవిజయం, తరువాతి స్థిరీకరణ సందర్భంలోనూ అక్షరాలా యదార్థమైనదని కామ్రేడ్ స్టాలిన్ యేనాడో చెప్పేడు. రెండో ప్రపంచయుద్ధకాలంలో మూడు సామ్రాజ్యవాద ప్రభుత్వాల్ని కూలద్రోసి, నూతన ప్రజాతంత్రాలను స్థాపించడంలోకూడా యిదే బుజువైంది. జనచైనా యొక్క ప్రస్తుత పరిస్థితిగాని, భవిష్యత్‌గాని చూస్తే యీ సూత్రమే నిజమని తేలుతుంది.

ఒక విషయం ఆలోచించి చూదాం. సోవియట్ యూనియనే లేకపోయి వుంటే, రెండో ప్రపంచయుద్ధంలో ఫాసిజం మీద విజయం సాధించి వుండకపోతే, జపాను సామ్రాజ్యవాదం ఓడించబడి యుండకపోతే, వివిధదేశాల్లో నూతనప్రజాతంత్రాలు బైలుదేరి యుండకపోయి వుంటే, తూర్పుదేశాల పీడితప్రజానీకాలు విముక్తి పోరాటాల్ని ప్రారంభించి యుండకపోతే, అమెరికా సంయుక్తరాష్ట్రాల్లో ఆంతరంగిక ప్రతిఘటనే

గనక లేకుంటే, యింగ్లాండు, ఫ్రాంసు, యిటలీ, జర్మనీ, జపాన్ మొదలైన పెట్టుబడిదారీ దేశాల్లోని ప్రతీఘాతుక పాలకవర్గాలతో అచ్చటి ప్రజానీకాలు పోరాటాలు సలుపకుండా వుంటూంటే.—వీటన్నిటియొక్క మొత్తం ప్రభావమే గనక లేక పోయినట్లైతే, మనమీాద విరుచుకుపడే ప్రతీఘాతుకశక్తులు యిప్పటికంటె అమిత బలాధిక్యతగలవై వుండేవేనని నిశ్చయంగా చెప్పగలం. అటువంటి పరిస్థితుల్లో మనం విజయం సాధించగలిగేవాళ్లమా? ఎంతమాత్రం కానేకాదు. అంతేగాదు. ఒకవేళ విజయాన్ని పొందినా దానిని స్థిరపరచుకోలేక పోయీవాళ్లం కూడాననని చెప్పితీరాలి.

చైనా ప్రజలు యిట్టి విషయాల్లో యెంతో అనుభవం సంపాదించేరు. చైనీయుల అనుభవం చాలకాలం క్రిందటే సన్ యత్ సేన్ తన మరణాత్పూర్వం గావించిన ప్రకటనలోనే స్పష్టంగా వుంది. అంతర్జాతీయ విప్లవశక్తులతో కలియాల్సిన అవసరాన్ని గూర్చి ఆయన ప్రకటనలో నొక్కి చెప్పేరు.

"మనకు బ్రిటిష్, అమెరికను ప్రభుత్వాల నుంచి సాయం కావాలి."

కాని ప్రస్తుతం యీా భావం కూడా చాల అమాయికమైనది. ఎందుకంటే బ్రిటిష్, అమెరికాల ప్రస్తుతపాలకులు సామ్రాజ్యవాదులు. వాళ్లు ఒక ప్రజాప్రభుత్వానికి తమ సాయాన్ని అందిస్తారా? ఎన్నటికీ అందించరు.

బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు మనతో వ్యాపారం సాగించుచో, లేక ముందుముందు వారు మనకు ఋణాల్ని మంజూరు చేయనంగీకరించుచో,—అదైనా పరస్పర లాభకరమైన షరతులపైననే,—యెందుకట్లు చేస్తారు? అట్లు చేయడాని కొకటే కారణం. ఆయా దేశాల పెట్టుబడిదార్లు డబ్బు చేసుకోవాలనుకుంటేనూ, బ్యాంకర్లు వడ్డీ సంపాదించాలనుకుంటేనూ తద్వారా తమ దేశాల్లోని ఆర్థిక సంకటాలనుంచి తాత్కాలికోపశాంతి నొందదలుస్తేనూ వాళ్లు మనతో సహకరిస్తారు. ఇట్లు చేయడం చైనా ప్రజలకు సాయపడడం కాదు.

మనతో వర్తక వ్యాపారాలూ, దౌత్య సంబంధాలూ నెరపాలని కోరుతూ అమెరికా, బ్రిటన్ దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలూ, యితర అభ్యుదయకర పార్టీలూ కూడా ఆ దేశాల్లో ఆందోళన గావిస్తూన్నాయి. సుహృద్భావమంటే అట్టిది; సహకారమంటే, సహాయమంటే అట్టిది. ఆ యా దేశాల్లోని బూర్జువాల చర్యలతో అట్టి వారి చర్యల్ని సమానంచేస్తూ మనం మాట్లాడరాదు.

తన జీవితకాలంలో సన్ యత్ సేన్ అనేకసార్లు సహాయంకోసం పెట్టుబడిదారీ దేశాలకు విజ్ఞాపనలు గావించేను. కాని ఫలితం శూన్యం. పైగా నిర్దాక్షిణ్యంగా యెదురు దెబ్బలు కూడాను. ఆయన జీవితంలో కేవలం ఒక్కసారి మాత్రమే విదేశసహాయం పొందగలిగేను, సన్ యత్ సేన్. అది సోవియటు యూనియను నుంచి.

మీరంతా సన్ యత్ సేన్ వీలునామాను పరికించమని కోరుతాను. సామ్యంకొరకై సామ్రాజ్యవాద దేశాలవైపు చూడమని ప్రజల నాయన కోరి యుండలేదు. 'ప్రపంచంలో యెవరైతే మనల్ని సమానులుగా చూస్తారో వారితోనే కలియమని మనకా మహాత్ముడాదేశించేరు. ఈ విషయంలో డాక్టరు సన్ కెంతో అనుభవముంది. ఆయన నెందరో పిలిచి, అగౌరవ పరచి, అవమానించేరు. మన మాయన మాటలు గుర్తుంచుకోవాలి. మళ్ళా యితరుల మాయ మాటల్లో మనం పడిపో కూడదు.

అంతర్జాతీయంగా మనం, సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘటనకు చెందిన వాళ్లం. దీని నాయకత్వం సోవియట్ యూనియన్‌ది. నిజాయితీ గలిగిన, స్నేహపూర్వమైన సహాయాన్ని మనం యీ పక్షాన్నుంచే ఆశించగలం గాని సామ్రాజ్యవాదుల పక్షాన్నుంచి కానేకాదు.

'మీది నియంతృత్వం!' అనే వారికి మా జవాబొకటే. 'అయ్యలారా! మీరనేది అక్షరాలా నిజం. మేము నియంతలమే. చైనా ప్రజల అనుభవాలన్నీ, యెన్నో దశాబ్దాలుగా సంచితమైన మన అనుభవాలన్నీ కూడా ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వాన్ని కొనసాగించమనే మన కాదేశిస్తున్నాయి.

ఐతే యీ నియంతృత్వాని కర్థం యేమిటి? ప్రతీఘాతుకులు తమ అభిప్రాయాలు వ్యక్తీకరించేందుకు హక్కుండదు. కేవలం ప్రజలకు మాత్రమే అట్టి హక్కుంటుంది.

ఈ 'ప్రజ' లంటే యెవరు? చైనా యొక్క ప్రస్తుతదశలో ప్రజలంటే కార్మికవర్గం, రైతాంగం, మధ్యతరగతులు, జాతీయ పెట్టుబడి దారులు,-వీళ్లు మాత్రమే.

కార్మికవర్గంయొక్కా, కమ్యూనిస్టు పార్టీయొక్కా నాయకత్వాన యీ వర్గాలన్నీ తమ స్వీయ రాజ్యాంగాన్ని సృష్టించుకునేందుకూ, స్వంత ప్రభుత్వాన్ని యెన్నుకొనేందుకూ ఐక్యమవుతాయి. ఎందుకంటే, సామ్రాజ్యవాదుల బంట్లయిన జమీందారీవర్గాలూ, సాధికార నిరంకుశ పెట్టుబడిదారీవర్గాలూ, వీళ్ల ప్రతినిధియైన ప్రతీఘాతుక కుమింటాంగుముఠా, వాళ్ల భక్తులు,-వీళ్లందరిమీదా తమ నియంతృత్వాన్ని కొనసాగించే టందుకే. ఇట్టి వాళ్ళందరినీ ప్రజాప్రభుత్వం అణిచి వుంచుతుంది. సరిగా ప్రవర్తించేందుకు మాత్రమే యీ జనానికి అవకాశ మీయబడుతుంది. వాళ్ళ యిష్టం వచ్చినట్లు, ఆటవికంగా మాట్లాడడానికీ, ప్రవర్తించ డానికీ వీళ్లకు ప్రజాప్రభుత్వం అవకాశ మీయదు. ఒకవేళ వాళ్లు హద్దుమీరి ప్రవర్తిస్తే వెంటనే శిక్షిస్తారు, అణిచివేస్తారు. ప్రజాతంత్ర విధానం కేవలం సామాన్య ప్రజానీకంలో మాత్రమే అమలు పరచబడి, వాళ్లకి వాక్సభా సమావేశ స్వాతంత్ర్యాల్ని యిస్తూంటుంది. ఓటింగు హక్కు సామాన్య ప్రజకు మాత్రమే వుంటుంది. ప్రతీఘాతుకులకు వోటు హక్కు తొలగించ బడుతుంది.

ప్రజలకు ప్రజాతంత్రం, ప్రతీఘాతుకులకు నియంతృత్వము,-

యీ రెండూ జతచేయబడితేనే ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వం అవుతుంది.

ఐతే యిల్లాంటి పరిస్థితు లెందుకు కొనసాగించ బడాలి? ఈ విషయంమీద ప్రతి ఒక్కరూ సుస్పష్టమైన అభిప్రాయాల్నే కలిగి వున్నారు. వ్యవహారాలనిట్లా కొనసాగించకపోతే విప్లవం పరాజయం పొందుతుంది: ప్రజలు బాధలు పడతారు; రాజ్యాంగం కూలి, నాశనమై పోతుంది.

'మీరు రాజ్యాంగాధికారాన్ని తొలగించ నిచ్చగించడం లేదా?' అని ప్రశ్నిస్తే, 'ఔను! తొలగించాలనే మా కోరిక. కాని, ప్రస్తుతం, తక్షణంమాత్రం కాదు.' అనేదే మాజవాబు. 'ఏమిటీ? ఎందుకుకాదు?' ఎందు కంటారా? సామ్రాజ్యవాదం యింకా బ్రతికివుంది గనుక. అంతే గాకుండా దేశంలో యింకా ప్రతీఘాతుక వర్గాలున్నాయి గనుక. వర్గ భేదాలింకా వున్నాయి గనుక.

మన ప్రస్తుత కర్తవ్యం, ప్రజల రాజ్యాంగ యంత్రాన్ని బలపరచడమే. అంటే ముఖ్యంగా, ప్రజా సైన్యాన్ని, ప్రజల పోలీసుల్ని, ప్రజల కోర్టుల్ని బలపరచడ మన్నమాట. ఇందుమూలంగా జాతీయ రక్షణలను, ప్రజల ప్రయోజనాల్నే కాపాడుతూ వుండగలము. ఈ పరిస్థితులు కల్పిస్తే, చైనాదేశం, కార్మికవర్గం, కమ్యూనిస్టు పార్టీల నాయకత్వాన నిశ్చయంగా పురోగమిస్తూ వ్యావసాయక స్థితినుంచి పారిశ్రామిక దేశంగా అభివృద్ధి పొందుతుంది. నూతన ప్రజాతంత్రం నుంచి సోషలిస్టు

సమాజానికీ, దానినుంచి చివరకు వర్గ భేదాలను తొలగించు కొని సార్వజనీన సామరస్య భావాన్ని సాధించుకొని కమ్యూనిజం వైపు సాగుతుంది.

సైన్యం, పోలీసు, కోర్టులు మొదలైన రాజ్యాంగ సాధన తతియంతా కూడా ఒకవర్గం మరొక వర్గాన్ని అణచి యుంచే సాధనాలు మాత్రమే. వ్యతిరేక వర్గానికి సంబంధించి నంత వరకూ యివి అణచి యుంచే సాధనాలే; వారి విషయంలో యివన్నీ హింసాత్మక, పీడనా సాధనాలే గాని వరాలు, దీవ నలు గావు.

'మీరు సాధువులుగారు!' బాగా చెప్పేరు! ప్రతీఘాతుక వర్గాలపట్ల మేము సాధువిధానాల నవలంబించమనడం నిజమే. విప్లవ వ్యతిరేకవర్గాల ప్రతీఘాతుకచర్యలపట్ల మావిధానా లతి కఠినంగా వుంటాయి. ప్రజలపట్లనే మా సాధు విధానాలు; ప్రజల చర్యలకే మారక్షణ; అంతేగాని ప్రజాపంక్తులకు బైట నున్నవారికి మాచర్యలు, విధానాలు శ్రీరామరక్షగా నుండవు.

ప్రజల రాజ్యాంగం కేవలం ప్రజల రక్షణకొరకే. ఒకసారి ప్రజారాజ్యాంగం నిర్మించుకొన్న తరువాత ప్రజాతంత్ర విధానాన్ని దేశమంతటా, సర్వత్రా, సంపూర్ణంగా అమల్లో బెట్టే అవకాశాన్ని ప్రజలు కలిగి వుంటారు. అప్పుడే ప్రజలు, దేశం లోపలా, విదేశాల్లోనూవున్న ప్రతీఘాతుకశక్తుల ప్రభావాన్నుంచి విముక్తులయే యత్నాలు చేయగలరు. (ఈ ప్రతీ ఘాతుక ప్రభావాలు యిప్పుడింకనూ బలీయములై వున్నాయి.

ఇంకా చాలా కాలంవరకూ యీ ప్రభావాలు బలీయంగానే వుంటాయి. వీటినంత శీఘ్రంగా తుడిచివేయజాలము.) ఈరీతిగా ప్రజలు తమ పాడు అలవాట్లను, భావాలను మార్చుకొంటూ, పాత సమాజాన్నుంచి సంక్రమించిన కుళ్లును క్షాళన గావించుకొంటూ నడుస్తారు. అప్పుడే వారు, ప్రతీఘాతుకులు చూపే చెడుమార్గాల్నీ, పెడత్రోవల్నీ పట్టకుండా, క్రమంగా సోషలిస్టు, కమ్యూనిస్టు సమాజ నిర్మాణం వైపు పురోగమిస్తూ, అభివృద్ధి జెందగలుగుతారు.

ఈ సందర్భంలో మనం వుపయోగించే పద్ధతులన్నీ ప్రజాతంత్ర యుతంగానే వుంటాయి. అనగా బోధనాత్మక, సానునయ విధానాలే గాని బలాత్కార మనే దెంతమాత్రం వుండదు. చట్టాలను ప్రజలు వుల్లంఘించి నట్లయితే శిక్షించ బడతారు; ఖైదు చేయబడతారు; ఆఖరికి మరణ శిక్ష విధించ వచ్చును కూడా. కాని, ఇవన్నీ వ్యక్తిగత సందర్భాలే. ఐతే, ప్రతీఘాతుకులపై, ఒక శత్రువర్గంగా వారిపై విధించబడే నియంతృత్వ విధానానికీ, యీ వ్యక్తిగత శిక్షలకీ ప్రధాన సూత్రాల్లోనే భేదంవుంది. ఇవిరెండూ విభిన్నమైన స్వభావ రీతులు గలవిగా వుంటాయి.

ప్రతీఘాతుక వర్గాలకూ, ముఠాలకూ చెందిన వారికి, వారి రాజకీయాధికారాన్ని కూలద్రోసిన తరువాత కూడా మనం భూమినిచ్చి, పనులు కల్పిస్తాం, వారిని జీవనోపాధికై పనిచేయ

నిస్తూ, పనిపాటుల ద్వారా ఆత్మ సంస్కారాన్నొందించి, నూతన వ్యక్తులుగా తయారయేటందు కవకాశం కల్పిస్తాము. కాని, దీని కొక్కటే షరతు. వాళ్లు తిరుగు బాటు చేయరాదు: పనిలో విఘ్నాలు, వినాశనం కలిగించరాదు; అల్లరులు చేయరాదు. వాళ్లకి పనిచేయడం యిష్టం లేకపోతే ప్రజాప్రభుత్వం వాళ్లచేత బలాత్కారంగా పనిచేయిస్తుంది. అంతేగాదు. వారికి బోధ కలిగించే టందుకై యెంతో ప్రచారం గావించ బడుతుంది. మనకు ఖైదీలుగా పట్టుబడిన సైనికోద్యోగులలో మన మెంత కట్టు దిట్టంగానూ, జాగ్రత గానూ బోధనాత్మక ప్రచార కార్యక్రమాన్ని సాగిస్తూన్నామో అంత పకడ్బందీ గానూ యీ ప్రతీఘాతుక వర్గాల్లో కూడా కొనసాగిస్తాము. దీన్ని కూడా ఒకరకమైన మృదు సాధనంగా, వరప్రసాదంగా చెప్పవచ్చును. కానైతేమాత్రం, అంతకుముందు శత్రు వర్గాలకు చెంది యున్న వారిమీద యిది బలాత్కారంగానే విధించ బడుతుంది. ఈ కార్యక్రమాన్ని, విప్లవకర ప్రజానీకాల్లో మనం సాగించే ఆత్మ బోధనాత్మక కృషితో పోల్చడానికి యెంతమాత్రం వీలులేదు.

ఈ పని, ప్రతీఘాతుక వర్గాల్ని పునస్సంస్కరించడానికై రాజ్యాంగం చేతనే, ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వం గల ప్రభుత్వం చేతనే నిర్వహించ బడగలదు. ఇది పూర్తైనపుడు, చైనాలోని దోపిడివర్గాల్లోకల్లా పెద్దవైన జమీందారీ, గుత్త పెట్టుబడిదారీ వర్గాలు యెట్టకేలకు సాంఘిక రంగంలోనుంచి తొలగించబడిపోతాయి.

అప్పుడింక జాతీయ బూర్జువావర్గం మాత్రమే మిగిలి వుంటుంది. ప్రస్తుత దశలోనే వారిలో తగినంతగా బోధనాత్మక వ్యాసంగం కొనసాగించబడుతుంది. సోషలిజాన్ని అమలుపరచు కొనే సమయం అంటే వ్యక్తిగత వ్యాపారాలను జాతీయం గావించే సమయ మాసన్నమైనపుడు మనం వారిని సంస్కరించి, మార్పుచేసే కృషిని యింకో అడుగు ముందుకు గొనిపోతాము. అప్పుడు ప్రజలు తమచేతుల్లో బలిష్ఠమైన రాజ్యాంగసాధనాన్ని కలిగివుంటారు. వారికింక జాతీయ బూర్జువావర్గం తిరుగబడు తుందేమోననే భయం వుండదు.

ఇక, రైతాంగంలో విద్యాబోధన గావించే పని చాలపెద్దది. రైతుల వుత్పత్తి విధానం అత్యంత వికేంద్రీకృతమై వుంటుంది. సోవియటు యూనియను అనుభవాన్నిబట్టి చూస్తే, వ్యవసాయ రంగంలో సోషలిజం ప్రవేశబెట్టడానికి సుదీర్ఘకాలం, అత్యంత కష్టమైన కృషి, బోధనా కార్యక్రమం అవసరమైవుంటాయని గ్రహించగలము. వ్యావసాయిక రంగంలోకూడ సోషలిజం ప్రవేశబెట్టినపుడే సంపూర్ణము, సుస్థిరమూ, సమగ్రమూనైన సోషలిజం స్థాపించబడిందని చెప్పగలము.

వ్యావసాయిక రంగంలో సోషలిజాన్ని ప్రవేశబెట్టాలంటే, మనం బలిష్ఠమైన పారిశ్రామికయంత్రాన్ని అభివృద్ధిగావించాలి. ప్రభుత్వాధీనంలో నడపబడే పరిశ్రమలు దానిలో ప్రధాన భాగంగా యేర్పడి వుండాలి. ప్రజల ప్రజాతంత్ర రాజ్యాంగం

ఒక్కొక్కడుగే వేస్తూ, దేశాన్ని పారిశ్రామిక మొనరించే సమస్య పరిష్కరించాలి. ఈ వ్యాసంలో ఆర్థిక సమస్యలను గూర్చి చర్చించు నుద్దేశ్యంలేదు. గాన ఆవివరాల్లోనికి యిప్పుడు వెళ్లను.

1924 లో జరిగిన క్యుమింటాంగ్ ప్రథమ జాతీయకాంగ్రెస్‌లో సుప్రసిద్ధమైన ఒక ప్రణాళిక అంగీకరించబడింది. ఈ కాంగ్రెస్‌ను డాక్టరు సన్‌యత్‌సేన్ స్వయంగా నాయకత్వం వహించి నడిపేను. దీనిలో కమ్యూనిస్టులుకూడా పాల్గొన్నారు. అందులో,-

"ఆధునిక యుగంలో వివిధదేశాల్లో వున్నటువంటి ప్రజా హక్కుల విధానం సర్వసాధారణంగా బూర్జువా వర్గంచే గుత్తగొనబడి, ప్రజాసామాన్యాన్ని అణిచియుంచే సాధనంగా తయారవుతూంది. కాని, క్యుమింటాంగ్ యొక్క ప్రజాహక్కుల సూత్రాలకి* సంబంధించినంతవరకు అవి దరహం మీద ప్రజాసామాన్యానికి చెందివుంటాయి. అంతేగాని అవి యే అల్ప సంఖ్యాకవర్గంయొక్క ప్రత్యేక గుత్తగా వుండిపోవు."

ఎవరు ఎవరిని నడిపించాలనే సమస్యను వదలిపెట్టి చూస్తే, క్యుమింటాంగ్ యొక్క యీ ప్రజాహక్కుల సూత్రం దరహం మీద నొక రాజకీయ కార్యక్రమంగా, మనం యింతదనుక చర్చిస్తూ వుండిన ప్రజల ప్రజాతంత్రం లేక నూతన ప్రజాతంత్రంతో సమానమైనదే నని చెప్పవచ్చును. రాజ్యాంగ విధానం గనక బూర్జువా వర్గంయొక్క ప్రత్యేకపుటాస్తి కానీయకండా జనసామాన్యంయొక్క సమష్టి స్వత్వంగా వుంచబడేటట్లయితే, దానికి తోడు కార్మికవర్గ నాయకత్వమనే షరతును కూడా చేర్చినట్లయితే, చాలు, అప్పుడింక మనకు ప్రజల ప్రజా

* డాక్టరు సన్‌యత్‌సేన్ యొక్క మూడు ప్రజా సూత్రాలు.

తంత్ర నియంతృత్వమందున్న రాజ్యాంగ విధానం తయారై వూరుకుంటుంది!

చియాంగ్ కైషక్ సన్‌యత్‌సేన్‌కు ద్రోహం గావించి, గుత్తపెట్టుబడిదారీ-జమీందారీ వర్గాల నియంతృత్వాన్ని శిరసా వహించి, చైనాప్రజల్ని అణచియుంచే సాధనంగా దాన్ని వుపయోగించేడు. విప్లవ ప్రతీఘాతుకమైన యీ నియంతృత్వం యిరవై రెండేళ్ళపాటు కొనసాగింది. ఇప్పుడే చైనా ప్రజాసామాన్యం మన నాయకత్వాన చియాంగు నియంతృత్వాన్ని కూలద్రోసింది.

మనం 'నియంతృత్వం' 'నిరంకుశాధికారం' అవలంబించుతూన్నామని నిందించే విదేశీయ ప్రతీఘాతుకులు తామే యీ నిరంకుశత్వ నియంతృత్వాల నవలంబించుతూన్నారు. వాళ్ళు ఒకే ఒక వర్గంయొక్క నియంతృత్వాధికారాన్నీ, నిరంకుశత్వాన్నీ విధించ చూస్తూన్నారు. శ్రామికవర్గానికీ, ప్రజాసామాన్యానికీ వ్యతిరేకంగా బూర్జువావర్గంయొక్క నిరంకుశాధికారాన్ని సుస్థిరంగా వుంచ ప్రయత్నించేవాళ్లు వాళ్లే.

సన్‌యత్‌సేన్ చెప్పినట్లు, ప్రతి దేశంలోనూ ఆధునిక యుగంలో ప్రజాసామాన్యాన్ని అణచియుంచ యత్నించేవారు బూర్జువావర్గమే. ఇటువంటి ప్రతీఘాతుకమూకనుంచే చియాంగ్ విప్లవవ్యతిరేకనియంతృత్వాన్ని నెరపడం నేర్చుకున్నది!

ఛూ హీస్ అనే సుంగ్‌వంశపు తత్త్వవేత్త యెన్నోగ్రంథాలు వ్రాసేడు; ఆప్తవాక్యాలెన్నెన్నో పలికేడు. ఆయన చెప్పిన

వాటి నందరూ మరచిపోయేరుకాని ఒక్క వాక్యాన్నిమాత్రం మరిచిపోలేదు: 'ఒరు లేయవి నీ కొనర్తురో అయ్యావియే నీ వారుల కొనర్పువము.' మనం సరిగా యీ రీతిగనే చేస్తున్నాము. సామ్రాజ్యవాదులు, వారి బంటులైన చియాంగ్ ప్రతీఘాతుకముఠా యితరుల కేమేమి చేసిరో దానినే మనమూ వారికి ముట్టచెపుతూన్నాము. అంతే.

విప్లవకర నియంతృత్వం, ప్రతీఘాతుక నియంతృత్వం, యివి రెండూ స్వభావంలో విభిన్నమైనవీ, పరస్పరవిరుద్ధమైనవీను. కాని, ప్రతీఘాతుక నియంతృత్వాన్నుంచే విప్లవ నియంతృత్వం పాఠాలు నేర్చుకొంది. అట్టి పాఠాలు చాల ముఖ్యమైనవి. విప్లవ ప్రతీఘాతుకులమీద పరిపాలన సాగించే పద్ధతులను క్షుణ్ణంగా నేర్చుకొంటేనే విప్లవకర ప్రజానీకం తమ రాజకీయాధికారాన్ని నిలబెట్టుకో గలదు. లేదా విదేశీయ, దేశీయ ప్రతీఘాతుక ముఠాలు ప్రజల రాజకీయాధికారాన్ని కూల ద్రోయగలరు; తిరిగి ప్రతీఘాతుకుల అధికారం చైనాలో స్థాపించబడగలదు. ఇట్లు జరిగితే విప్లవకర ప్రజానీకానికి సర్వనాశనం జరుగుతుంది.

కార్మికవర్గం, రైతాంగం, మధ్యతరగతులు,– వీరందరి ఐక్యతయే ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వానికి పునాది. అందులోనూ చైనా ప్రజానీకంలో నూటికి యెనభై పైగావున్న కార్మికుల, రైతుల ఐక్యతమీదనే ముఖ్యంగా యిది ఆధారపడి

వుంటుంది. సామ్రాజ్యవాదుల్నీ, క్యూమింటాంగు ప్రతీఘాతుక ముఠానూ కూలద్రోయడంలో కార్మిక రైతువర్గాలే ప్రప్రధాన ములు. అంతేగాక యీ రెండువర్గాల ఐకమత్యం మీదనే నూతన ప్రజాతంత్రంనుంచి సోషలిజానికి పురోగమనంకూడా ఆధారపడివుంటుంది.

ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వం కూడా కార్మికవర్గ నాయకత్వాన నడవాలి. కార్మికవర్గం బహుదీర్ఘదృష్టిగలదీ, పక్షపాత రహితమైనదీ, న్యాయశీలత, విప్లవాభినివేశము, సంబద్ధత గలదీను. కార్మికవర్గనాయకత్వం లేకపోతే విప్లవం పరాజయ మొందుననే సత్యాన్ని విప్లవాల చరిత్ర మనకు ఋజువు చేస్తూంది. కాని, కార్మికవర్గ నాయకత్వంవుంటే విప్లవం విజయవంత మవుతుంది. సామ్రాజ్యవాదశకంలో యే దేశంలోనూ యే నిజమైన విప్లవాన్నీ యితరవర్గాలేవీ విజయవంత మొనర్పలేవు. దీనికి తార్కాణంగా నేనొకవిషయాన్ని చెప్పగలను. మనదేశంలో అనేక సందర్భముల్లో మధ్యతరగతులూ, జాతీయ బూర్జువా వర్గాలూ విప్లవాల్ని సారథ్యం వహించి నడిపినాయి. కాని, అవన్నీ పరాజయం పొందినాయి.

ప్రస్తుత దశలో జాతీయ బూర్జువాకు అత్యంత ప్రాముఖ్యత వుంది. ఇంకా మనప్రక్కనే సామ్రాజ్యవాదం నిలిచి వుంది. ఇది చాల భయంకరమైన శక్తి. చైనా నిజమైన అర్థిక స్వాతంత్ర్యాన్ని పొందడానికి యింకా చాలకాలం పడుతుంది. మన

దేశపు ఆర్థిక నిర్మాణంలో ఆధునిక పరిశ్రమలు అత్యల్పతమ భాగం మాత్రమే. సరియైన, సంపూర్ణమైన లెక్కలింకనూ తయారు కాలేదు, గాని కొన్ని భోగట్టాల నాధారపరచుకొని వేసిన అంచనాల ప్రకారం చూస్తే, మన మొత్తం జాతీయ రాబడిలో నూటికి పదివంతులు మాత్రమే పరిశ్రమలవల్ల సమకూరుతూంది. విదేశీయ సామ్రాజ్యవాద ఒత్తిడిని యెదుర్కొనుటకునూ, వెనుకబడియున్న మన ఆర్థిక విధానాన్ని ఒకడుగు ముందుకు గొనిపోవడానికిన్నీ మన గ్రామసీమల్లోనూ, నగరాల్లోనూగల పెట్టుబడిదారీ విధానాన్ని సంపూర్ణంగా వినియోగించుకొంటూ, మొత్తం జాతీయార్థిక విధానానికి ప్రోద్బలకంగానూ, ప్రజల జీవికకు లాభకరంగానూ వుండేట్లు చేయాలి. ఈ వుమ్మడి పోరాటంలో జాతీయ బూర్జువావర్గమును మనం సమైక్యపరచాలి. పెట్టుబడిదారీ విధానాన్ని హద్దుల్లో వుంచి, నియమబద్ధం గావించడమే మన ప్రస్తుతవిధానం గాని దాన్ని తొలగించుట కానేకాదు. ఐతే, యీవిప్లవంలో జాతీయ బూర్జువావర్గం నాయకత్వం వహించజాలదు; పరిపాలనా యంత్రంలో జాతీయ బూర్జువా ప్రధానపాత్ర వహించజాలదు. ఎందుచేతనంటే జాతీయ బూర్జువావర్గంయొక్క ఆర్థిక సాంఘిక పరిస్థితులే దానికి బలహీనతనూ, హ్రస్వదృష్టినీ, అధైర్యాన్నీ కలిగిస్తాయి. అంతేగాదు. ఈవర్గంలో చాలమందికి ప్రజాసామాన్యమంటే భయభీతులు కూడను.

'ప్రజానీకాన్ని మేల్కొల్పాలి!' 'రైతు కూలీలను సాయ

పడాలి !' అంటూండేవారు, సన్‌యత్‌సేన్ కూడా. కానైతే యీపనులు, మేల్కొల్పడం, సాయపడడం, చేయాల్సిందెవరు? ఆయన అభిప్రాయంలో యీపని గావించేది మధ్యతరగతీ, జాతీయ బూర్జువావర్గమూను. కాని, ఆచరణలో యిది జరిగేది కాదు. సన్‌యత్‌సేన్, నలభై యేళ్ళపాటు సాగించిన విప్లవపోరాటం జయప్రదంగాకపోడానికి కారణం యేమిటి? సామ్రాజ్యవాదశకంలో పెట్టీ బూర్జువా, జాతీయ బూర్జువాలు యేవిప్లవాన్నీ విజయవంతంగా నడపజాలరు. ఇదే కారణంగాని మరొకటిగాదు.

ఇంక, మన యిరవై యెనిమిదేళ్ళ విప్లవానుభవం మరోరీతిగావుంది. మన యీ అనుభవం అమూల్యమైంది. దాని సారాంశం యీక్రింది మూడు హంశాల్లోవుంది. 1 మార్క్స్, ఏంజిల్సు, లెనిన్, స్టాలిన్‌ల సిద్ధాంతాల నూతగాగొన్న, సుశిక్షితమైన పార్టీసటాలం మనకుంది; అది ఆత్మవిమర్శ అనే ఆయుధాన్నుపయోగిస్తూ, ప్రజాసామాన్యంతో అతి సన్నిహిత సంబంధాలు కలిగివుంది. 2 అటువంటి పార్టీచే నడుపబడేసైన్యం మనకుంది. 3 అటువంటి పార్టీచే నడుపబడుతూ అన్నివర్గాల విప్లవకరదళాలూ, ముఠాలూ, పార్టీలూ చేరివున్న సంయుక్త సంఘటనవుంది. ఈలక్షణాలన్నీ మనలను మన ముందున్నవారికంటె విశిష్టత గలవారినిగా చేస్తున్నాయి. ఈమూడు లక్షణాల వల్లనూ మనం ప్రధాన విజయాన్ని సాధించగలిగేము. మనం

ఒకచుట్టుదారినిబడి ప్రయాణం గావించేము. మనపార్టీ లోపలనే వున్న వామపక్ష, దక్షిణపక్ష పెడమార్గాలతోనూ, అవకాశ వాదధోరణులతోనూ మనం నిరంతరం, నిరంతరాయంగా పోరాడుతూ వచ్చేము. ఈమూడు ప్రధాన విషయాలమీదనూ యేమైనా పెద్దతప్పులను చేసినప్పుడల్లా మనపార్టీ పరాజయా లను పొందుతూవచ్చింది. తప్పులూ, పరాజయాలూ మనకు పాఠాలు గరపుతూ, మనలను మరికొంత వివేకవంతులనుగా జేస్తూ వచ్చినాయి. అప్పుడు మన పార్టీవ్యవహారాలు యింకొం చెం బాగుగా, మెరుగ్గా చక్కబెట్టబడుతూ వచ్చేవి. ఏరాజ కీయ పార్టీయున్నూ, వ్యక్తియును తప్పులు చేయకండా తప్పిం చుకోజాలదు. కాని, అంతగా పెద్దతప్పులు చేయరాదనేది వాంఛనీయం. ఒకసారి ఒకతప్పు జరిగినప్పుడు అది తప్పక సవ రించబడాలని మనం గట్టిగా కోరుతాము. ఆసవరణ యెంత శీఘ్రంగానూ, యెంత సంపూర్ణంగానూ జరిగితే అంత మంచిది.

మన అనుభవాల నన్నిటినీ క్రోడీకరించి ఒకే ఒక ప్రధాన నిర్ణయం గావించాలంటే అదెల్లావుంటుంది? రైతు కూలీల ఐక్యతపై నాధారపడిన ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వం, కార్మికవర్గంచేత కమ్యూనిస్టు పార్టీద్వారా నడుపబడేదికావాలి. అట్టి మన ప్రజాతంత్ర నియంతృత్వం అంతర్జాతీయ విప్లవశక్తు లన్నిటితోనూ విధిగా చేతులు కలపాలి. మన విధానం, అను భవం, మన ప్రధాన కార్యక్రమం కట్టకడపటికి యిట్టిదని చెప్పి తీరాలి.

మనపార్టీ తన యిరవైయెనిమిది సంవత్సరాల సుదీర్ఘ కాల జీవితంలోనూ ఒక ప్రధానవిషయాన్ని సాధించింది. అదేదంటే విప్లవపోరాటంలో ప్రధానమైన విజయం. ఇది ప్రజలవిజయం. అందులోనూ చైనావంటి ఒక మహాదేశంలో గలిగిన ఘన విజయంగనక మనం యీసందర్భంలో గొప్ప విజయోత్సవం చేయవలసివుంది.

కాని, ముందు యింకా యెంతోపని మిగిలివుంది. ఒక మహా పర్వతాన్ని అధిరోహిస్తూ, పది అడుగులు వేసిన దశలోనే మన మిప్పుడున్నాము. మనం సాధించిన గతవిజయాలన్నీ చేరితే, పదివేలమైళ్ళ మహాప్రస్థానంలో పది అడుగలంతమాత్రమే. మిగతా శత్రుశేషాలన్నిటినీ తొలగించాలి. బ్రహ్మాండమైన ఆర్థిక పునర్నిర్మాణ కార్యక్రమం, కర్తవ్యం నెరవేర్చాలి. మన కింతదనుక సుపరిచితములైన విషయాలెన్నో ప్రక్కకు బెట్టివైచి, మనకింతవరకూ అచుంబితాలైన నూతన విషయాల నెన్నటినో మనం నిర్వహించాల్సి వుంటుంది. ముందు ముందు యెన్నో కష్టాలను మనం అధిగమించాలి. మన మీదపడే ఆర్థిక సమస్యలు సరిగా నిర్వహించుకోలేమనే నక్క ఆశతో సామ్రాజ్యవాదులు వేచివున్నారు. వాళ్లు ప్రక్క ప్రక్కల నిలబడి, మన పరాజయంకోసం నిరీక్షిస్తూన్నారు.

మనం యీకష్టాలన్నిటినీ అధిగమించుతూ, మనకు తెలియని కొత్తసంగతులను నిరంతరం నేర్చుకుంటూండాలి.

ఆర్థిక నిర్మాణకృషిని మనం అందరిదగ్గరా నేర్చుకోవాలి. వాళ్లెటువంటివాళ్లైనాసరే వ్యవహారదక్షు లందరిదగ్గరా మనం మనకు కావలసినవిషయాల్ని నేర్చితీరాలి. మనం వాళ్ళని గురు తుల్యులుగా గౌరవించాలి. వాళ్ళవద్ద శ్రద్ధతోనూ, ఆసక్తి తోనూ నేర్చుకోవాలి. మనకేవిషయమైనా తెలియనప్పుడది తెలిసినట్లు మనం నటించకూడదు. అధికార రోగపూరితవైఖ రినీ, దర్పోద్ధతినీ మన మెన్నడూ ప్రదర్శించరాదు. ఎవరైనా కానీండి, ఏవిషయాన్నైనా కానీండి, కొన్నినెలలు, ఒక యేడాది, రెండేళ్ళు లేదా నాలుగేళ్ళైనా సరే కృషిగావిస్తే అది చిట్టచివరకి సాధించబడే తీరుతుంది.

సోవియట్ యూనియన్‌లోని కొందరు కమ్యూనిస్టులుకూడా మొదట్లో ఆర్థిక విషయాల్ని సరిగా నిర్వహించలేకపోయేరు. అప్పుడూ సామ్రాజ్యవాదులు వాళ్ళ పరాజయంకోసం కనిపెట్టు కుని కూర్చున్నారు. కాని సోవియట్‌యూనియన్ కమ్యూనిస్టు పార్టీ చిట్టచివరకు విజయాన్ని సాధించింది. లెనిన్, స్టాలిన్‌ల నాయకత్వాన సోవియట్ కమ్యూనిస్టులు విప్లవాన్ని గొనవచ్చి జయం పొందడమేగాకుండా విప్లవానంతర పునర్నిర్మాణాన్ని కూడా కొనసాగించి జయం పొందగలిగేరు. అప్పుడే వాళ్ళు మహత్తరమైన సోషలిస్టు రాజ్యాంగాన్ని నిర్మించేరు.

అట్టి సోవియటు కమ్యూనిస్టుపార్టీ మనకుత్తమ గురువు. మనం దానినుంచి నేర్చుకుంటాం. జాతీయ, అంతర్జాతీయ పరి

స్థితులన్నీ మన కనుకూలంగానే వున్నాయి. ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వ మనే ఆయుధంమీాద మనం పరిపూర్ణమైన విశ్వాస ముంచవచ్చును. ప్రతీ ఘాతుకులు మినహా మిగతా అందర్నీ మనం దేశవ్యాపితంగా ఐక్యపరచి, మనధ్యేయంవైపు దృఢంగా, నిశ్చయంగా పురోగమించగలము. ఇది నిస్సందేహము.

చైనా ప్రజల రాజకీయసలహా మహాసభయొక్క ప్రిపరేటరీ కమిటీ సమావేశంలో యిచ్చిన వుపన్యాసము 1949 జూన్ 15

సోదర ప్రతినిధులారా!

మన క్రొత్త రాజకీయ సలహా మహాసభ తాలూకు ప్రిపరేటరీ కమిటీ సమావేశం నేడు ప్రారంభమవుతూంది. క్రొత్త రాజకీయ సలహా మహాసభకు ముందు కావాల్సిన తతంగ మంతా పూర్తిచేసి, దానిని శీఘ్రంలో సమావేశపరచడానికీ, ప్రజాతంత్రయుతమైన సంయుక్త ప్రభుత్వాన్ని యేర్పరచడానికీ సన్నాహాలు చేయడమే యీా సమావేశ కర్తవ్యాలు. దేశంలో యింకా మిగిలివున్న క్యుమింటాంగ్ ప్రతీఘాతుక శక్తుల్ని శీఘ్రంగా యేరి పారేయడానికీ, చైనా నంతనూ ఐక్యం చేయడానికీ, ప్లానుప్రకారంగా దేశవ్యాపితంగా పునర్నిర్మాణకార్యాల్ని రాజకీయార్థిక సాంస్కృతిక దేశరక్షణారంగాల్లో సాగించడానికీ

మన ప్రజలందరినీ ఒక్కొక్కడుగే పురోగమింప చేయాలి. మన మీ పని చేస్తామని మన ప్రజలందరూ ఆశిస్తున్నారు. మనం దీన్ని చేసేతీరాలి.

మన పార్టీ, 1948 మే 1 వ తేదీని మన దేశీయులకు యీ కొత్త రాజకీయ సలహా మహాసభను సూచించింది. దేశంలోని అన్ని ప్రజాతంత్రపార్టీలూ, గ్రూపులూ, అన్ని ప్రజాసంఘాలూ, వివిధ బృందాలకు చెందిన ప్రజాతంత్రవాదులూ, జాతీయ మైనారిటీలూ, విదేశాల్లోని చైనీయులూ కూడా యీ సూచనను అత్యుత్సాహంతో సమర్థించేరు. సామ్రాజ్యవాదాన్నీ జమీందారీ విధానాన్నీ, గుత్తపెట్టుబడిదారీ విధానాన్నీ, క్యూమింటాంగ్ ప్రతీఘాతుక ముఠానూ ప్రభుత్వాధికారభ్రష్టులుగా చేయడం అవసరమని మనపార్టీతోబాటుగా పైన చెప్పబడిన యితర పార్టీలూ, బృందములూ, వ్యక్తులూ కూడ అంగీకరిస్తూన్నారు. దేశంలోనూ, విదేశాల్లోనూ వున్న అందరు చైనీయుల, అల్పసంఖ్యాకవర్గాల, వివిధబృందాలకు చెందిన ప్రజాతంత్రవ్యక్తుల, అన్ని ప్రజాసంస్థల, ప్రజాతంత్ర పార్టీల - గ్రూపుల ప్రతినిధులతో గూడిన రాజకీయ సలహా సమావేశం జరపడం అవసరమనికూడా వారందరూ భావించేరు. అంతేగాక చైనాలో ప్రజల ప్రజాతంత్ర రిపబ్లిక్ అవతరించిందని ప్రకటించడం అవసరమనీ, దీనికై ప్రజాతంత్ర సంయుక్త ప్రభుత్వం యెన్నుకోవాలనీ వారందరూ విశ్వసిస్తున్నారు. మన మాతృభూమి అర్థవలస, అర్థజమీందారీ దుస్థితినుంచి బైటపడి,

స్వేచ్ఛ - శాంతి - ఐక్యత - బలం - సంపద,- వీటితో తులదూగు స్వాతంత్ర్యమార్గంలో ముందుకు సాగాలంటే యిదొక్కటే మార్గమని నిశ్చయంగా చెప్పగలం.

ఇది అభ్యుదయకాములందరకూ సమానమైన రాజకీయ పునాది. అన్ని ప్రజాతంత్ర పార్టీలూ, బృందాలూ, అన్ని ప్రజా సంస్థలూ, అన్నితరహాల ప్రజాతంత్రవాదులూ, జాతీయ అల్ప సంఖ్యాకవర్గాలూ,విదేశాల్లోని చైనీయులుతోసహా మనపార్టీ గావించే రాజకీయ పోరాటాని కిదే రాజకీయపునాది. అంతే గాదు. ఐక్యప్రజాపోరాటానికి చైనాజాతి కంతకూ యిది సమాన రాజకీయ పునాది. ఇది అత్యంత దృఢమైనది. ఏమా త్రం సూక్ష్మదృష్టి, నిజాయితీ ప్రజాతంత్రభావమూగల పార్టీ, బృందము, ప్రజాసంస్థ, వ్యక్తికూడ యీ విషయంలో యేకాభి ప్రాయాన్నే కలిగివున్నారు. చైనా నెదుర్కొంటూన్న సమస్య లన్నిటినీ పరిష్కరించేందుకు యీ మార్గ మొక్కటే సమర్థ మైనదని అందరూ విశ్వసిస్తున్నారు.

మన ప్రజలంతా తమదేయైన ప్రజా విముక్తిసైన్యాన్ని బల పరచి, విజయాన్ని సాధించేరు. 1946 జూలైలో ప్రారంభమైన యీ ప్రజా విముక్తి పోరాటం యిప్పటికే మూడేళ్ళపాటు సాగింది. విదేశీయ సామ్రాజ్యవాదుల సహాయంతో క్యూమిం టాంగ్ ప్రతీఘాతుకముఠాయే యీ యుద్ధాన్ని ప్రారంభించింది. ఈ ముఠాయే ద్రోహంతో సంధిపత్రాన్ని చించిపారవైచి, 1946 జనవరిలో గావించబడ్డ పి. సి. సి. తీర్మానాన్ని భగ్నం

చేసి, ప్రజలమీద యుద్ధాన్ని ప్రారంభించేరు. ఐనా యీ ప్రతీఘాతుక ముఠా వీరులైన ప్రజావిముక్తి సైనికులచే ఓడించబడ్డారు. కొద్దికాలంక్రిందటే క్యూమింటాంగు ప్రతీఘాతుకముఠాయొక్క రాజీతతంగం గుట్టు బైటపడింది. అప్పుడు ప్రజావిముక్తిసైన్యం ధైర్యసాహసాలతో పురోగమించి యాంగ్‌ట్జీనదిని దాటింది. అప్పుడే క్యూమింటాంగు ముఠా రాజధానియైన నాంకింగ్ నగరం పతనమైంది; షాంఘై, హాంగ్‌చౌ, నాన్‌చాంగ్, వూహాన్, సియాంగ్‌నగరా లప్పుడే విముక్తిచెందేయి. ఈ క్షణంలో ప్రజా విముక్తిసైన్య నివహాలు, చైనా చరిత్రలో యింతదనుక కనీవినియుండని దండయాత్రలను దక్షిణ, పశ్చిమోత్తర పరగణాలమీద సాగిస్తూన్నాయి.

ప్రజా విముక్తిసైన్యం గత మూడేండ్లలో 55,90,000 క్యూమింటాంగ్ సైన్యాన్ని తుడిచిపెట్టింది. ఇక క్యూమింటాంగ్‌కు మిగిలివున్న సైన్యం,— రిగ్యులరు - యిరిగ్యులరు పటాలాలు, వెనకభాగంలోని మిలిటరీ సంస్థలూ, స్కూళ్ళు, సిబ్బందీ,— అంతా ప్రోగుచేసి 15,00,000 కు మించదు. వాళ్ళనికూడ అనతికాలంలోనే తుడిచివేయగలము.

ఈ విజయం చైనా ప్రజలందరిదీను. అంతేగాదు. యావత్ప్రపంచ ప్రజావిజయమే యిది. సామ్రాజ్యవాదులు, వాళ్ళ బంట్లయిన వివిధదేశాల ప్రతీఘాతుకులూ మినహాయిస్తే చైనా ప్రజల యీ ఘనవిజయం చూసి వుప్పొంగనివా రీవిశాల ప్రపంచంలో ఒక్కరూ వుండరు. చైనాప్రజలూ, యితరదేశప్రజలూ

వారి వారి శత్రువులపై గావించే పోరాటాలకు ప్రయోజనం ఒక్కటే. చైనాప్రజలూ, యావత్ప్రపంచప్రజలూ కూడా యీవిషయాన్ని పూర్తిగా గుర్తించేరు. చైనాప్రజల్ని క్రూరంగా అణచివేయడానికై చైనా ప్రతీఘాతుక ముఠాలను సామ్రాజ్య వాదులే పురిగొల్పి నడిపిస్తున్నారనీ; యిట్టి ప్రతీఘాతుకుల్ని చైనాప్రజనీకమంతా యేకమై పోరాడి పడగొట్టిందనీ కూడ అంతా గుర్తించేరు.

ఈ సందర్భంలో ప్రజల దృష్టిని ఒక ముఖ్యవిషయంమీదకు ప్రసరింపచేయాల్సిన అవసరం వుంది. సామ్రాజ్యవాదులూ, వాళ్ళ బంట్లయిన చైనా ప్రతీఘాతుకముఠాలూ కూడా చైనా నడిగడ్డమీద తమకు గలిగిన పరాజయాలతో లొంగిపోరు. వాళ్ళింకా ఒకరొకరికి సాయంచేసుకుంటూ, చైనా ప్రజానీకాన్ని యెదిరించేందుకు సర్వవిధాల యత్నిస్తూంటారు. వాళ్ళు తమ యేజంట్లను రహస్యంగా చైనాలోకి పంపించి, విచ్ఛిన్నచర్యలు గావిస్తారు. వాళ్ళు దేశవిచ్ఛిత్తిని ప్రోత్సహిస్తారు. ఇది తప్పదు. వాళ్ళు యిటువంటి దుష్ప్రయత్నాల నెప్పుడూ మరచిపోరు. చైనా ప్రతీఘాతుకుల్ని ప్రోత్సహించి, చైనారేవులను దిగ్బంధం చేయిస్తారు. అవసరమైతే యీ పనికి తమ సైన్యాల్నికూడా సాయం పంపుతారు. అవకాశమున్నంతవరకు వాళ్ళిట్టి దుశ్చర్యల్ని గావిస్తూనే వుంటారు. లేదా వాళ్ళింకా తెగించి, తమ సాయుధ దళాల్ని మన దేశసరిహద్దుల నాక్రమింప పంపవచ్చును. మన మీలాటి విషయాలన్నిటినీ జాగ్రత్తగా ఆలోచించాలి.

ఏదో విజయం సాధించేముగదా యని మనం సామ్రాజ్యవాదుల-వాళ్ళబంట్ల దుష్టప్రతీకారపూరిత కుట్రలపట్ల అజాగ్రతగా ఒక్క-క్షణం కూడా వుండరాదు. అజాగ్రతగా నున్నవారు రాజకీయంగా వుదాసీనత వహించినవాళ్ళూ, తమ ఆయుధాలు క్రిందబెట్టినవాళ్లు అవుతున్నారన్నమాట. ఈ పరిస్థితుల్లో చైనా ప్రజలంతా యేకమై దృఢనిశ్చయంతో సంపూర్ణంగా శుభ్రంగా యెక్క-డెక్క-డ చైనాప్రజలమీద సామ్రాజ్యవాదులూ, వాళ్ళ బంట్లయిన ప్రతీఘాతుకులూ యేయేకుట్రలు పన్నుతూన్నా వాటిని మొగ్గలోనే త్రుంచివేస్తూండాలి.

చైనా విముక్తం గావాలి ; చైనా స్వతంత్రంగా వుండాలి. చైనా వ్యవహారాలన్నీ చైనావారిచేతనే నిర్వహించబడాలి, నిర్ణయించబడాలి. ఏ సామ్రాజ్యవాదదేశం మన వ్యవహారాల్లో కలగచేసుకున్నా సహించము.

చైనా విప్లవం చైనా ప్రజలందరియొక్క- విప్లవం. సామ్రాజ్యవాదులూ, జమీందారీవాదులూ, గుత్తపెట్టుబడిదారులూ, క్యుమింటాంగు ప్రతీఘాతుక ముఠా, వాళ్ళబంట్లూ మినహాగా మిగిలినవాళ్ళంతా మన మిత్రులే. మనది విశాలమైన ఐక్యసంఘటన. దీనిలో కార్మికవర్గం, రైతాంగం, మధ్యతరగతులూ, జాతీయ బూర్జువావర్గం కూడా చేరివున్నారు. విశాలమైన యీ ఐక్యసంఘటన యెంతో దృఢమైనది. మన శత్రువులందర్నీ ఓడించేందుకూ, కష్టములన్నిటినీ అధిగవించేందుకూ సమర్థమైనదై, అశ్రాంతమైన శక్తిగలదైవుంది.

సామ్రాజ్యవాదం సంపూర్ణ వినాశోన్ముఖమైవున్న యుగంలో వున్నాం, మనమిప్పుడు. సామ్రాజ్యవాదులు బ్రహ్మాండమైన సంక్షోభంలో యిరుక్కునివుండి, తరుణోపాయం లేకుండా వున్నారు. చైనా ప్రజల్ని వాళ్ళెట్లా యెదిరించినా లెక్కచేయకండా, కడపటి విజయం సాధించగల శక్తిస్తోమతులు గలిగి వున్నామని నిశ్చయంగా చెప్పగలం.

అదే సమయంలో యావత్ప్రపంచానికీ మనం వెల్లడిస్తాం: "సామ్రాజ్యవాదాన్నీ, చైనాప్రజలపై వాళ్లు చేస్తూన్న కుట్రలనూ మాత్రమే యెదిరిస్తున్నాము. సమానత్వం, పరస్పర లాభం, పరస్పరగౌరవం, పరస్పరప్రాదేశిక హక్కుల్ని మన్నించడం, — అనే సూత్రాలమీద ఆధారపడి మనం యితర దేశాలతో దౌత్యవ్యవహారాల నేర్పాటుచేసుకొనేందుకు సంప్రదింపు లారంభిస్తాము. కాని, మనతో స్నేహాన్ని కోరే విదేశీయ ప్రభుత్వం చైనా ప్రతీఘాతుకులతో తమ సంబంధాల్ని తెగ త్రెంపులు చేసుకోవాలి; వారు చైనాప్రతీఘాతుకులతో తిరిగి సహకరించరాదు. వారికి సాయం చేయరాదు. వారు చైనా ప్రజాప్రభుత్వంపట్ల కపటపుస్నేహాన్నిగాక నిష్కపటస్నేహాన్ని ప్రదర్శించాలని కోరుతాము. చైనాప్రజలు యావత్ప్రపంచ ప్రజలతోను స్నేహపూర్వక సహకారాన్ని నెరపగోరుతున్నారు. ఉత్పత్తి నధికంచేయటానికిన్నీ, ఆర్థికవిధానాన్ని అభివృద్ధిపరచడానికిన్నీ మనం అంతర్జాతీయ వ్యాపారాన్ని పునరుద్ధరించాలనీ, విస్తృతపరచాలనీ కోరుతాము.

"సోదర ప్రతినిధులారా! ఇప్పుడు నూతన రాజకీయ సలహా సంఘాన్ని సమావేశపరచడానికీ, ప్రజాతంత్ర సంయుక్తప్రభుత్వా న్నేర్పరచడానికీ కావాల్సిన పరిస్థితులు యేర్పడి వున్నాయి. దేశంలోని ప్రజానీకమంతా అత్యాతురతతో మన మటువంటి సమావేశాన్ని గావించి, అట్టి ప్రభుత్వా న్నేర్పుస్తామని నిరీక్షిస్తూన్నారు. మనం యిప్పుడు తీసుకొనే కార్యక్రమం ప్రజల ఆశల్ని సఫలం గావిస్తుందనిన్నీ, అందులోనూ అతి శీఘ్రకాలంలోనే అట్లు జరుగుతుందనిన్నీ నేను విశ్వసిస్తున్నాను.

"ఒకసారి గనుక ప్రజాతంత్ర సంయుక్త ప్రభుత్వం యేర్పడిందంటే, దాని ప్రధాన కర్తవ్యం యీ క్రిందిరీతిగా వుంటుంది: 1. మిగిలివున్న ప్రతీఘాతుకులందర్నీ తుడిచివేయడం, వాళ్ళ విచ్ఛిన్నచర్యల్ని అణిచివేయడం; 2. ప్రజల ఆర్థికవ్యాపారాలన్నిటినీ పునరుద్ధరించి, అభివృద్ధిపరచేందుకు చేయగల ప్రయత్నాలన్నీ చేయడం; అదే సమయంలో ప్రజల సాంస్కృతిక, విద్యావిషయిక కృషినంతనూ పునరుద్ధరించి అభివృద్ధిచేయడం.

"ఒకసారి చైనాయొక్క అదృష్టం గనుక ప్రజల చేతుల్లో భద్రం గావించబడిందంటే వారు దానినెంతో ముందుకు గొనిపోతారు. ఉదయించిన సూర్యుడు తన తేజోకిరణ జాలాన్ని విశ్వమందంతటా బరపుతూ, మురికిగుంటల నెండించివేసి, ప్రాణిలోకానికి సౌఖ్యకరుడైనట్లు మన చైనాప్రజ ప్రతీఘాతుక ప్రభుత్వం మిగిల్చిన మురికిగుంటల నింకించివేస్తుంది. యుద్ధం

వల్ల తగిలిన గాయాలన్నీ మానిపోతాయి. అప్పుడు మనం నూతనమైన, దృఢమైన, సంపద్వంతమైన ప్రజల ప్రజాతంత్ర రిపబ్లిక్‌ను చైనాలో చూడగలుగుతాము. అది కేవలం నామ మాత్రంగానేగాక యదార్థంగాకూడ ప్రజారిపబ్లిక్‌గా వుంటుంది.

"చైనాప్రజల ప్రజాతంత్ర రిపబ్లిక్ చిరస్థాయి యగుగాక!
"ప్రజాతంత్ర సంయుక్త ప్రభుత్వం చిరస్థాయి యగుగాక!
"చైనాప్రజల ఐక్యత దుర్భేద్యమై చిరస్థాయి యగుగాక!"

★

చైనాప్రజల రాజకీయ సలహా సంఘ ప్రథమ విస్తృత సభలో యిచ్చిన ప్రారంభోపన్యాసం

[1949 సెప్టెంబరు - 21]

సోదర ప్రతినిధులారా!

దేశప్రజలంతా గాఢంగా వాంఛిస్తూన్న రాజకీయ సలహా సంఘ సమావేశం యిప్పుడే ప్రారంభమైంది.

మన యీసమావేశానికి ఆరువందలకుపైగా ప్రతినిధులువచ్చి వున్నారు. దేశంలోని అన్ని ప్రజాతంత్ర పార్టీలూ, బృందాలూ, ప్రజాసంస్థలూ, ప్రజావిముక్తిసైన్యం, అన్ని జాతులూ, వివిధ ప్రాంతాలూ, విదేశాల్లోవున్న చైనీయులూ,- తమప్రతినిధుల్ని యిక్కడికి పంపించేరు. మన సమావేశం చైనాప్రజల విశాల యైక్యతకు పునాదిగా వుందని యిందువల్ల తెల్లమవుతూంది.

ఇటువంటి విశాల ప్రజాయైక్యత యేర్పడిందంటే, అమెరికా సామ్రాజ్యవాదులచే బలపరచబడిన క్యుమింటాంగ్ ప్రతీఘాతుక ప్రభుత్వాన్ని మనం ఓడించడమే కారణము. సుమారు మూడేళ్ళ అల్పకాలంలోనే శూరులైన ప్రజావిముక్తి సైన్యాలు క్యుమింటాంగు ప్రభుత్వంయొక్క కోట్లాది సైన్యాల దాడుల్ని భగ్నం గావించి, తిరుగుదాడులు గావిస్తున్నాయి. ఇటువంటి సైన్యాన్ని ప్రపంచం కనివినియెరుగదు. ప్రస్తుతం మన ప్రజావిముక్తి సైన్యములు తైవాన్, క్వాంటుంగ్, క్వాంసీ, క్వీచౌ, జెచువాన్, సింకియాంగ్ ప్రాంతాల్లోనికి చొచ్చుకొనిపోయి, దాడులు చేస్తున్నారు. చైనాలో అత్యధికసంఖ్యాక ప్రజలు అప్పుడే విముక్తి నొందినారు. ఈ మూడేళ్ళలోనూ చీనాప్రజానీకం యేకమై నిలిచి, ప్రజా విముక్తిసైన్యాన్ని బలపరుస్తూ, శత్రువుల నెదిర్చి ప్రధానవిజయాన్ని సాధించేరు. ఈ పునాది పైననే యిప్పుడు చైనాప్రజల రాజకీయ సలహా సంఘ సమావేశం జరుగుతూంది.

మన యీ సమావేశానికి 'రాజకీయ సలహాసభ' అని పేరు వుంచడానికి కారణం మూడేళ్ళక్రిందట చియాంగ్కైషక్ తో సహా యిదే పేరుతో నొక సభ యేర్పడడమేనని చెప్పాలి.

అప్పుడా సభను చియాంగ్ క్యుమింటాంగ్ ముఠా భగ్నం గావించేరు. కాని దాని ప్రభావం చీనాప్రజల హృదయాల మీద గాఢంగా పడింది. సామ్రాజ్యవాదుల బంట్లయిన

చియాంగ్ ముఠాతో కలిసి ప్రజల కుపయోగకరమైన కార్య మేదీ కొనసాగించలేమని అందరికీ విస్పష్టమైపోయింది, యిందు మూలంగా. అప్పటి సమావేశంలో గావించబడిన తీర్మానాలు కూడా నిష్ప్రయోజనకరములే ఐనాయి. తమకు అదను దొరుకగానే క్యుమింటాంగ్ యీ తీర్మానాలను చించి పారవైచి, ప్రజలమీద దారుణయుద్ధాన్ని రుద్దింది. ఆ సభవల్ల కలిగిన ప్రయోజన మొక్కటే. ప్రజలకు యిందువల్ల గాఢమైన అనుభవం గలిగింది. సామ్రాజ్యవాదుల బంట్లయిన చియాంగు ముఠా, క్యుమింటాంగ్‌తో రాజీ అనేది తలపోయనే రాదనీ, వీళ్ళని కూలద్రోయడమో లేదా వాళ్ళ చేతుల్లో హతులమై అణగారివుండడమో తప్ప మరోదారి లేదనీ ప్రజలంతా గ్రహించేరు. ఈ రెండూగాక మరోమార్గాంతరం లేనేలేదనీ, మన ముందున్నవి యివి రెండేమార్గాలనీ ఆనాటి రాజకీయసలహాసభ ఋజువు గావించింది.

మూడేళ్ళు గడిచాయి, అది జరిగి. ఈ మధ్యకాలంలో చైనాప్రజలు కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన అతిశీఘ్రంగా చైతన్యవంతులవుతూ పురోగమించి, సంఘటితులై, దేశవ్యాపితమైన ఐక్యసంఘటనను నిర్మించుకున్నారు. సామ్రాజ్యవాదం - జమీందారీ విధానం - గుత్తపెట్టుబడిదారీ విధానం, - యీ మూడింటి సమిష్టిప్రతిసధియైన క్యుమింటాంగు ప్రభుత్వంపై సాగించబడే ప్రజావిముక్తి యుద్ధాన్ని చైనాప్రజలంతా సమర్ధించేరు. క్యుమింటాంగ్ ప్రతీఘాతుక ప్రభుత్వమును చైనాప్రజలు ఓడించివేసేరు.

చైనాలో సామ్రాజ్యవాదపాలనను తుదముట్టించేరు. రాజకీయ సలహా సంఘాన్ని పునరుద్ధరించేరు.

చైనాప్రజల రాజకీయ సలహాసంఘం ప్రస్తుతం పూర్తిగా వేరైన ప్రాతిపదికమీద సమావేశపరచబడింది. దేశ ప్రజానీకానికంతకూ ప్రాతినిధ్యం వహించగల యీ సమావేశం చైనా ప్రజలందరి విశ్వాసాన్నీ చూరగొని, వారిచే సమర్థించబడుతూంది. అందుచేతనే యీ సమావేశం, తాను అఖిల చైనా ప్రజాసభయొక్క విధులను, అధికారములను నెరవేరుస్తున్నానని ప్రకటిస్తూంది.

చైనాప్రజల రాజకీయ సలహా సంఘంయొక్క, చైనా ప్రజారిపబ్లిక్ కేంద్ర ప్రజాప్రభుత్వంయొక్క ప్రధాన చట్టాన్నీ, చైనాప్రజల రాజకీయ సలహాసంఘ సాధారణ కార్యక్రమాన్నీ, సదరు సంఘ నేషనల్ కమిటీ యెన్నికను, చైనా ప్రజారిపబ్లిక్ యొక్క కేంద్ర ప్రజామంత్రుల యెన్నికను, చైనా ప్రజారిపబ్లిక్ యొక్క జాతీయ జెండాను, జాతీయ చిహ్నాన్నీ నిర్ణయించడం, రాజధానీ స్థలనిర్ణయం గావించడం, ప్రపంచ ప్రజలందరి కాలమానాన్ని స్వీకరించడం, — యిదంతా మన యీ సమావేశ కార్యక్రమంలో వున్నాయి.

సోదర ప్రతినిధులారా! మనం నేడు గావిస్తూన్న కృషి చరిత్రాత్మక ప్రాముఖ్యత గలదని అందరికీ తెలుసు. మానవ జాతిలో నాలుగోవంతున్న చైనాజాతి మేలుకొంది, లేచి నిలచింది. మనజాతి యెల్లపుడూ ధైర్యాన్నీ, పాటుపడే స్వభా

వాన్ని గలిగి వుంటూనే వచ్చింది. కేవలం యిటీవలి కాలం లోనే చైనా జాతి కొద్దిగా వెనుకబడింది. అదైనా విదేశీయ, సామ్రాజ్యవాదుల, స్వదేశీయ ప్రతీఘాతుక ప్రభుత్వపు పీడనా, దోపిడీవల్లనే యని చెప్పాలి.

మన ముందుతరంవారు ఒక శతాబ్దానికి పైగా విదేశీయ దేశీయ పీడకులనుంచి విముక్తి జెందేందుకు నిర్భయంగా, అవిరామంగా పోరాటం సల్పేరు. ఇట్టిదే, 1911 లో డాక్టర్ సన్‌యత్ సేన్ నడిపిన విప్లవంకూడా. ఆయనే చైనావిప్లవానికి ప్రారంభకుడు, సంచాలకుడు. తాను ప్రారంభించిన యీ విప్లవాన్ని చివరకంటా సాగించమని మన తండ్రులు మన కాదేశించేరు. అదే మన మీనాడు నిర్వర్తిస్తున్నాము. మనమందరం యేకమై విముక్తిపోరాటంద్వారా, ప్రజా విప్లవంద్వారా, దేశీయ విదేశీయ దోపిడీగాండ్ర నందరనూ ఓడించాము. మన మిప్పుడు చైనా ప్రజారిపబ్లిక్ స్థాపనను అత్యుత్సాహంతో ప్రకటించు కుంటూన్నాము.

ఇది మొదలుకొని మన జాతికూడ ప్రపంచంలోని శాంతి కాముక, స్వాతంత్ర్యకాముక దేశాల మహాకుటుంబంలో ప్రవేశిస్తూంది. ఇంతటినుంచీ చైనా తన స్వకీయ నాగరకతనూ, జీవనవిధానాన్నీ నిర్మించేందుకై ధైర్యంగా కష్టించి కృషిగావిస్తుంది. అదే సమయంలో ప్రపంచ శాంతినీ, అన్నిదేశాల స్వాతంత్ర్యాన్నీ బలపరుస్తూంటుంది. ఇకముందెప్పుడూ మన

జాతి అవమానిత జాతిగా వుండబోదు. మనం యీనాడు లేచి నిలబడ్డాం. మన విప్లవ మీనాడు ప్రపంచ ప్రజలందరియొక్క సానుభూతినీ, పొగడ్తలనూ అందుకుంది. మనమిత్రులు ప్రపంచ మంతటా గలరు.

ఐతే మన విప్లవ మింకా ముగియలేదు. ప్రజావిముక్తి యుద్ధమూ, విప్లవోద్యమమూ యింకా ముందుకు సాగిపోతున్నాయి. మనం మన కృషిసింకా రెట్టించాలి. సామ్రాజ్య వాదులూ, దేశంలోని ప్రతీఘాతుకులూ తమ ఓటమి సంగీకరించి, చల్లగా పండుకుని నిద్రపోరు. వాళ్ళింకా తమప్రతిఘటనా పోరాటాల్ని సాగిస్తూనే వుంటారు. దేశమంతటా శాంతి స్థాపించబడిన తరువాతకూడ వాళ్ళు తమ విచ్ఛిన్నచర్యల్ని సాగిస్తూ, రకరకాలైన అల్లరులను గందరగోళాలను లేవనెత్తుతూంటారు. వాళ్ళు తమ పరిపాలనను చైనాలో పునస్థాపించేందుకు ప్రతి రోజూ, ప్రతి నిముషమూ ప్రయత్నిస్తూనేవుంటారు. ఇది తప్పనిసరి. ఇందులో సందేహ మెంతమాత్రం లేదు. అందుచేత మనం ప్రమత్తులమై వుండరాదు.

మన మనుసరిస్తూన్న పరిపాలనా పద్ధతినే ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వ మంటాము; యిదొక చక్కని ఆయుధం. దీనితో ప్రజావిప్లవ విజయఫలాల్ని సంరక్షించుకోవడం, దేశీయ విదేశీయ ప్రతీఘాతుక శత్రువులు తమ అధికారాన్ని పునస్థాపించుకోడానికై చేసే కుట్రల నెదుర్కోవడం చేయగలం. మన మీ ఆయుధాన్ని వజ్రాయుధం వలె దృఢంగా పట్టుకోవాలి.

అంతర్జాతీయంగా మనం శాంతికాముకులూ, స్వాతంత్ర్య ప్రియులూనైన దేశాలతోను, ప్రజలతోనూ కలవాలి. అందు లోనూ ప్రత్యేకంగా సోవియటు యూనియన్‌తోను, నూతన ప్రజాతంత్రరాజ్యాలతోను ఐకమత్యంగా వుండాలి. ఇట్లయితే మనం యేకాకులంగా వుండిపోము. మన ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వాన్ని బలపరచుకుంటూ, అంతర్జాతీయ మిత్రులతో మైత్రి నెరపుకుంటూ, మన విజయాన్ని స్థిరపరచుకుంటూ వుండగలము.

ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వమూ, అంతర్జాతీయ మిత్రులతో నెయ్యమూ, మన దేశపునర్నిర్మాణ కార్యాన్ని త్వరగా సఫలీకృతం చేయగలవు. ఇప్పటికప్పుడే దేశవ్యాపితంగా ఆర్థిక పునర్నిర్మాణ మహాకార్యం మనల నెదుర్కొంటూంది. మన కనేక అవకాశాలున్నాయి; నలభైయెనిమిదికోట్ల జనాభా, తొంభైఆరులక్షల చతురపు కిలోమీటర్ల వైశాల్యమూ మన కున్న అవకాశాల్లో అతిప్రధానమైనవి.

ఇట్టి మహదవకాశాలేగాక మనముందు యెన్నో క్లిష్టతర ఘట్టాలుకూడా వున్నమాట నిజమే. కాని యీ కష్టాలన్నింటినీ మనం వీరోచిత పోరాటాలద్వారానూ, నిరంతర కృషి ద్వారానూ అధిగమించి తీరుతాము. కష్టాల నధిగమించడంలో చైనీయుల అనుభవం అపారమైనది. మనమూ, మన తాత తండ్రులూ యెన్నో కష్టాల నెదుర్కొని, చాలకాలం పోరాడి,

అమితశక్తివంతులైన దేశీయ విదేశీయ ప్రతీఘాతుకుల నోడించ గలిగినపుడు, విజయానంతరం, యిప్పుడు మన దేశాన్ని పున ర్నిర్మాణం గావించి, సంపద్వంతంగాను, సమృద్ధంగానూ యెందుకు చేయలేము? కష్టించి కృషిచేయడం మన సాంప్ర దాయికము ; దీనికితోడు ప్రతీఘాతుకులను తీవ్రంగా యెదు ర్కొంటూ, ఐక్యతను కాపాడుకుంటూ, ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వాన్ని పూతగాగొని, అంతర్జాతీయ మిత్రులతో మైత్రి నెరపుతూ వున్నట్లయితే ఆర్థిక పునర్నిర్మాణ రంగంలో కూడ మనం శీఘ్రవిజయాల్ని సాధించగలము.

శీఘ్రంగా ఆర్థికపునర్నిర్మాణాన్ని సాగిస్తామంటే, దానినిబట్టి సాంస్కృతికాభివృద్ధి కూడ కలుగుతూంటుంది. చైనీయు లనాగ రికులని పరిగణించే కాలం వెళ్లిపోయింది. ప్రపంచంలో వున్నత సంస్కృతిగల జాతిగా మనం తయారవుతాము.

మన జాతీయ రక్షణలను బలపరచుకుంటూ, మనదేశం తిరిగి యే సామ్రాజ్యవాదులకూ అలవిగాకుండా చేస్తాము. మన ప్రజల సాయుధబలాలు సంఘటితపరచుకుని, బలపరచుకుంటూ వుండాలి. అగ్నిపరీక్షల్లో కాకలుతీరిన వీరయోధులు మనప్రజా విముక్తి సైనికులు. అటువంటి సైన్యం మన సాయుధబలాలకు పునాదిగా వుంది. కేవలం భూతలసైన్యాలే గాక శక్తివంతమైన నౌకాదళం, శక్తివంతమైన విమానదళం కూడ మనకు కావాలి.

దేశీయ, విదేశీయ ప్రతీఘాతుకులు మనను చూచి గడగడ లాడనీండి! మనకు యిదిచేతగాదు, అదిచేతగాదని వాళ్ళెంత

చెప్పుకుని మురిసిపోయినా, మనం నిరంతరాయంగా గమ్యస్థానానికి పోయితీరుతాము. మన చైనాప్రజలు అజేయులు.

ప్రజా విముక్తియుద్ధంలోనూ, ప్రజా విప్లవంలోనూ బలియైన వీరు లమరు లగుదురుగాక !

ప్రజా విముక్తియుద్ధం, ప్రజావిప్లవం శ్లాఘ్యమగుగాక !

చైనా ప్రజారిపబ్లిక్‌నకు స్వస్తియగుగాక !

చైనా ప్రజల రాజకీయ సలహా సంఘ సమావేశం విజయవంతము, స్తవనీయము అగుగాక !

★

మానవులు - మహీధరములు

రచన: ఇలిన్.

వైజ్ఞానిక గ్రంథము.

మానవులూ, మహీధరములూ మలయుచో మహాకార్యము లుద్భవించునని మహాకవి యొకరు అన్నారు. దాని యర్థమేమిటి? ప్రకృతిలో అనంతశక్తు లంతర్భూతమై వున్నాయి. సూర్యునిలో, యెడారిలో, పర్వతాలలో; అణువణువునా బ్రహ్మాండమైన శక్తి వుంది. దానిని విజ్ఞానియైన మానవుడెట్లు స్వోపయోగానికి దెచ్చుకుని, సుఖసంపదలతో స్వేచ్ఛననుభవించగలడో తేటతెల్లమైన సులభశైలిలో వివరించబడింది. గోర్కీ మహాకవి యీ గ్రంధానికి పీఠిక వ్రాస్తూ, 'ఇదొక వచోగీత' మని మెచ్చుకొన్నాడు. విజ్ఞాన శాస్త్రవిషయాల నరటిపండొలచి చేతబెట్టినట్లు వ్రాసిన వుత్కృష్ట గ్రంధము. 450 పుటలు. రు. **5-0-0**

★

రష్యా విప్లవం - 1905

రచన: వి. ఐ. లెనిన్.

'విప్లవ మొక కళ' అన్నాడు లెనిన్ మహాశయుడు. 1905 లో రష్యా విప్లవం గూర్చి లెనిన్ చక్కని పాఠాలను తీసుకొని, బోధించి యున్నాడు. ఏయే విప్లవ దశలలో యే యే యెత్తుగడలను అవలంబించాలో, యే వర్గాలను కలుపుకోవాలో,—విప్లవదశలు, యెత్తుగడలు యెల్లావుంటవో అనే క్లిష్టవిషయాలనుగూర్చి చక్కని పాఠాల నిందులో యిచ్చి యున్నారు. ప్రతి విప్లవవాదీ చదివి తీరాల్సిన గ్రంధం. చాల కాలం తర్వాత పునర్ముద్రించబడింది. 120 పుటలు. రు. **1-4-0**

విశ్వసాహిత్యమాల, రాజమండ్రి.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA113B168
పుస్తకం పేరు	ప్రజల ప్రజాతంత్రనియంతృత్వం
తారీఖు	26/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	57
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Ruksana
పేజీలు విడదీసినది	Ruksana
స్కాన్ చేసినది	Mounika
పరీక్ష చేసినది	THASIN
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good